APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శనివారం | 26-04-2025 | సంపుటి : 15 | సంచిక : 267 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



**పాక్ పౌరులు దేశం విడిచి వెళ్లాలి** 2లో



**కాంగ్రెస్‌ను, మోడీని ప్రశ్నిస్తూనే ఉంటాం** 2లో

# సిద్దిపేటకు తెలంగాణకు పేగుబంధం

- ఆనాడు కెసిఆర్ ఇక్కడి నుంచే కదిలారు
- యువత ర్యాలీని ప్రారంభించిన హరీష్ రావు



**సిద్దిపేట- నీలగిరివార్త :** తెలంగాణ ఉద్యమానికి సిద్దిపేటకు పేగు బంధం ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. నేడు విద్యార్థులు, యువత చేపట్టిన పాదయాత్ర రేపు బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడానికి విజయ యాత్రగా కాబోతున్నదని చెప్పారు. సిద్దిపేట నియోజకవర్గం కేంద్రం రంగదాంపల్లి అమర వీరుల స్థూపం నుంచి వరంగల్ సభ వద్దకు వెయ్యి మంది విద్యార్థి, యువత చేపట్టిన పాదయాత్రను హరీశ్‌రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..నాడు సిద్దిపేట నుంచే కేసీఆర్ సైకిల్ యాత్ర చేపట్టి వరంగల్ సభకు ఊళ్లకు ఊళ్లు కదిలించారని గుర్తుచేశారు. చాలా పార్టీలు పుడుతుంటాయి, పోతుంటాయి.. కానీ బీఆర్ఎస్ మాత్రం లక్ష్యాన్ని ముద్దాడిందని తెలిపారు. కేసీఆర్ అనే ఒక గొంతు కోట్ల గొంతుకలను ఏకం

మిగతా 2వ పేజీలో...

## దేశాన్ని చీల్చడమే ఉగ్రవాదుల లక్ష్యం

- ఉగ్రవాదం తుదముట్టించేందుకు సంఘటిత పోరాటం
- శ్రీనగర్‌లో మీడియాతో రాహుల్



**శ్రీనగర్- నీలగిరివార్త :** పహల్‌గామ్ ఉగ్ర దాడి వెనుక వ్యూహం దేశ ప్రజలను చీల్చడం అని, ఉగ్రవాదాన్ని శాశ్వతంగా ఓడించేందుకు భారత్ సంఘటితంగా నిలవడం తప్పనిసరి అని లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ శుక్రవారం ఉద్ఘాటించారు. 'అది దుర్భర విషాదం. ఏమి జరుగుతోందో తెలుసుకుని, సాయం చేయడానికి ఇక్కడికి వచ్చాను. జమ్మూ కాశ్మీర్ ప్రజలు అందరూ ఈ భీకర దాడిని ఖండించారు. వారు దేశానికి పూర్తి మద్దతు ప్రకటించారు' అని రాహుల్ శ్రీనగర్‌లో విలేకరులతో చెప్పారు. శుక్రవారం ఉదయం శ్రీనగర్ చేరుకున్న కాంగ్రెస్ అగ్ర నేత

మిగతా 2వ పేజీలో...




# అటెన్షన్

- పీవోకే నియంత్రణ రేఖ వద్ద ఉద్రిక్తతలు
- కాల్పులకు తెగబడ్డ పాకిస్తానీ బలగాలు
- తిప్పికొట్టిన భారత భద్రతా దళాలు
- లష్కరే టాప్ కమాండర్ అల్తాఫ్ హతం

**శ్రీనగర్- నీలగిరివార్త :** జమ్మూ కాశ్మీర్‌లోని నియంత్రణ రేఖ వెంబడి పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది. పాకిస్థాన్ దళాలు.. భారత్ పోస్టులపై కాల్పులకు తెగబడ్డాయి. దీంతో అప్రమత్తం అయిన భద్రతా బలగాలు తీవ్రంగా తిప్పికొట్టాయి. పాక్‌పై ప్రతీకారం తీర్చుకుంటామని ఆర్మీ వర్గాలు పేర్కొన్నాయి. అయితే ఇప్పటి వరకు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని పేర్కొన్నాయి. తాజా కాల్పుల నేపథ్యంలో ఆర్మీ చీఫ్ ఎల్‌ఓసీ దగ్గరకు వెళ్లనున్నట్లు తెలుస్తోంది. ఆర్మీ చీఫ్ కాశ్మీర్ పర్యటనలో ఉండగా పాక్ ఈ

మిగతా 2వ పేజీలో...

### అమెరికా కోసమే నానా గడ్డీ కరిచాం

- ఉగ్రవాదులను అందుకే పెంచి పోషించాం
- పాక్ రక్షణమంత్రి ఖవాజా సంచలన వ్యాఖ్యలు

2లో



### పాక్ పౌరుల జాబితా పంపండి

- రాష్ట్రల సిఎంలకు అమిత్ షా ఆదేశం
- అటారీ-వాఘా సరిహద్దుకు పాక్ పర్యాటకులు

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** ఆయా రాష్ట్రాల్లో ఉన్న పాక్ జాతీయులను గుర్తించి వారిని వెనక్కి పంపించే ఏర్పాట్లు చేయాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అన్ని రాష్ట్రాలను కోరారు. ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ఆయన శుక్రవారం మాట్లాడారు. తొలుత స్థానికంగా ఉంటున్న పాకిస్థానీయులను గుర్తించి ఆ సమాచారం కేంద్రానికి


మిగతా 2లో...



### ఇస్రో శాస్త్రవేత్త కస్తూరిరంగన్ కన్నుమూత

2లో

- తొమ్మిదేళ్లపాటు ఇస్రో చైర్మన్‌గా సేవలు
- ఆయన మృతికి పలువురు సంతాపం




### ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎంఐఎం విజయం

- ఎంఐఎం మీర్జా రియాజ్‌కు 63, బీజేపీ అభ్యర్థి గౌతమ్‌రావుకు 25 ఓట్లు

2లో

# ఊపిరి పోయని హెల్త్‌కార్డులు!

- చెల్లవంటున్న పలు ఆస్పత్రుల యాజమాన్యాలు
- అక్కరకు రాని ఈహెచ్‌ఎస్, జేహెచ్‌ఎస్ కార్డులు
- నిమ్స్‌లోనూ సవాలక్ష కొర్రీలు, పరిమితులు
- రోడ్డు ప్రమాద బాధితుడికి ససేమిరా అన్న నిమ్స్
- ఈహెచ్‌ఎస్ వర్తించదని తిరస్కరించిన ఆస్పత్రి వర్గాలు
- కేసీఆర్ మార్క్ హెల్త్‌కార్డ్స్ పనికిరావంటున్న ఆస్పత్రులు
- హెల్త్‌కార్డ్స్‌లో ఏ మార్పులు చేయని రేవంత్ సర్కారు
- ఆవేదనలో ప్రభుత్వోద్యోగులు, జర్నలిస్టులు




**ప్రత్యేక ప్రతినిధి - నీలగిరివార్త :** ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్, జర్నలిస్టల హెల్త్ స్కీమ్ ఈ రెండూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తరువాత ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, రాష్ట్రం లో ఉన్న జర్నలిస్టుల కోసం తెచ్చిన పథకాలు. పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న సామెత చందాన ఉద్యోగులకు, జర్నలిస్ట్‌లకు ఆపత్కాలంలో ఆదుకునే విధంగా లేవు. దీంతో రోడ్డు ప్రమాదాలతో పాటు ఇతర కఠినమైన జబ్బులు వచ్చినప్పుడు ఉపయోగపడటం లేదని ఉద్యోగులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పీసీసీఅధ్యక్షుడిగాఉన్న సమయంలో నిత్యం కేసీఆర్ పాలసీలను తప్పు పట్టిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న తరువాత కనీసం ఈ స్కీమ్‌లో మార్పులు చేయక పోవడంపై ఉద్యోగులు ఒకింత అసంతృప్తి వ్యక్తం చేసున్నారు. కోమాలోకి పోయిన పేషంట్‌కు నిమ్స్‌లో ఈహెచ్ఎస్ వర్తించదని తేల్చి చెప్పారంటే కేసీఆర్ తీసుకొచ్చిన అతిపెద్ద ఉద్యోగుల హెల్త్ స్కీమ్ పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని ఉద్యోగులు అంటున్నారు. స్కూల్ టీచర్ల దంపతుల కుమార్తె ఈ నెల 17వ తేదీన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కోమాలోకి వెళ్లిపోయింది. రోడ్డుపైనే కారును పార్క్ చేసిన డ్రైవర్.. నిర్లక్ష్యంగా డోర్ తీయడంతో కారు పక్క నుంచే ఆ యువతి వెళుతున్న స్కూటీకి తగిలింది. దీంతో ఆ యువతి స్కూటీ పై నుంచి కింద పడింది. వెంటనే వెనుకాల వస్తున్న ద్విచక్రవాహనం రోడ్డుపై పడిన ఆ అమ్మాయిపై తల మీదుగా వెళ్లింది. ఈ ప్రమాదంలో ఆ యువతి తలకు బలమైన గాయమైంది. కోమాలోకి వెళ్లిపోయిన విషయం తెలుసుకున్న అమ్మాయి తల్లిదండ్రులైనటీచర్లు తమ కుమార్తె ను అప్పటికప్పుడు యశోదా ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడి వైద్య ఖర్చులు భరించలేక నిమ్స్ ఆసుపత్రికితరలించారు. వచ్చీ రావడం తోనే తమ ఈహెచ్ఎస్ కార్డు ద్వారా ఎమర్జెన్సీ వార్డులో చేర్పించారు. ఎమర్జెన్సీ నుంచి ఐసీయూకు మార్చిన తరువాత న్యూరో డిపార్ట్‌మెంట్‌కు కేసును బదిలీ చేశారు. బ్రెయిన్ డ్యామేజ్ అయినందున సర్జరీ చేయడం కష్టమని, వెంటిలేటర్ పైననే ఉంచి వైద్య చికిత్స అందించాలని న్యూరో డిపార్ట్‌మెంట్‌వాళ్లు సూచించారు. న్యూరోలో సర్జరీకే ఈహెచ్ఎస్ వస్తుంది కానీ ఇతర వైద్య సేవలకు వర్తించదని చెబుతూ డబ్బు చెల్లించి వైద్యం చేయించుకోవాలని ఆసుపత్రి యజమాన్యం ఉచిత సలహా ఇచ్చింది. రోడ్డు యాక్సిడెంట్‌లో తీవ్ర గాయాల పాలైన తమ బిడ్డకు ఈహెచ్ఎస్ మేరకు చికిత్స అందించమంటే డబ్బులు చెల్లించాలని చెప్పడమేమిటని ఆ దంపతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు హెల్త్ కార్డు ఉన్న తరువాత కూడా అత్యసర వైద్యానికి చెల్లింపులు చేయాలనడం ఎంత వరకు సమంజసం? అని ప్రశ్నిస్తున్నారు. ఈహెచ్ఎస్‌లో అన్నింటికీ వైద్య సేవలు అందడం లేదని ఉద్యోగ సంఘాలనాయకులు చెబుతున్నారు కార్డుదారులు కార్పొరేట్ హాస్పిటల్స్ కు వెళితే లోనికి కూడా రానీయడం

మిగతా 2వ పేజీలో...




## నోవాటెల్‌లో భారత్ సమ్మిట్ ప్రారంభం

- పాల్గొన్న మంత్రి పొంగులేటి

**హైదరాబాద్- నీలగిరివార్త :** హెచ్ఐసీసీలోని నోవాటెల్ వేదికగా తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో 'భారత్ సమ్మిట్' జరుగుతోంది. పెట్టుబడులు, న్యాయం, అహింస, ప్రపంచ శాంతి లక్ష్యంగా దీన్ని నిర్వహిస్తున్నారు. వివిధ దేశాల నుంచి ప్రతినిధులు తరలివచ్చారు. భారత్ సమ్మిట్‌కు వచ్చిన విదేశీ ప్రతినిధులకు ఘనస్వాగతం లభించింది. తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా కళాకారులు, పలువురు కాంగ్రెస్ నేతలు స్వాగతం పలికారు. బోనాల డప్పులు, సాంస్కృతిక కార్యక్రమాలతో సదస్సుకు వారిని ఆహ్వానించారు. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు

మిగతా 2వ పేజీలో...

## జేబులు నింపుకునేందుకే కాళేశ్వరం

- వచ్చే కేబినెట్‌లో ఎన్‌డీఎస్ఏపై చర్చించి చర్యలు
- బిఆర్ఎస్ రైతులకు క్షమాపణలు చెప్పాలి
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హైదరాబాద్- నీలగిరివార్త :** రైతులకు బీఆర్ఎస్ క్షమాపణ చెప్పాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎన్‌డీఎస్ఏ రిపోర్టుపై అధ్యయం చేస్తామన్నారు. వచ్చే కేబినెట్‌లో ఎన్‌డీఎస్ఏపై చర్చించి చర్యలు తీసుకుంటామన్నారు. ఎవడి అయ్య జాగీరు అని కట్టారని ప్రశ్నిస్తూ.. కాళేశ్వరం రైతుల కోసం కాదు జేబులు నింపుకునేందుకు కట్టారు అంటూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర స్థాయిలో

మిగతా 2వ పేజీలో...

నీలగిరి వార్త
తెలుగు దిన పత్రిక
శనివారం
26- 04- 2025

# ఇస్రో శాస్త్రవేత్త కస్తూరిరంగన్ కన్నుమూత

- తొమ్మిదేళ్లపాటు ఇస్రో చైర్మన్‌గా సేవలు
- ఆయన మృతికి పలువురు సంతాపం



**బెంగళూరు- నీలగిరివార్త :** ప్రముఖ శాస్త్రవేత్త, ఇస్రో మాజీ ఛైర్మన్ డాక్టర్ కస్తూరి రంగన్(84) కన్నుమూశారు. బెంగళూరులోని ఆయన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఆయన పూర్తి పేరు కృష్ణస్వామి కస్తూరి రంగన్. కేరళలోని ఎర్నాకులంలో ఆయన జన్మించారు. ముంబై యూనివర్సిటీలో ఫిజిక్స్‌లో మాస్టర్స్ చేసిన రంగన్.. అహ్మదాబాద్ ఫిజికల్ రీసెర్చ్ లాబోరేటరీ నుంచి 1971లో డాక్టరేట్ అందుకున్నారు. 1990 నుంచి 1994 వరకూ ఆయన యూఆర్ఎసి డైరెక్టర్‌గా పని చేశారు. 1994 నుంచి 2003 వరకూ తొమ్మిదేళ్ల పాటు- భారతీయ అంతరీక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) ఛైర్మన్‌గా సేవలు అందించారు. జెఎన్‌యూ ఛాన్సలర్‌గా, కర్ణాటక నాలెడ్జ్ కమిషన్ ఛైర్మన్‌గా కస్తూరిరంగన్ పనిచేశారు. 2003-2009 వరకూ ఆయన రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. అంతేకాకుండా ప్రణాళికా సంఘం సభ్యుడిగానూ సేవలందించారు. దీంతో పాటు- మోదీ సర్కార్ తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానం ముసాయిదా కమిటీకి అధ్యక్షుడిగా రంగన్ పని చేశారు. ఇస్రో శాస్త్రవేత్త నంబీ నారాయణన్ మీద దేశద్రోహం ఆరోపణలు వచ్చినప్పుడు ఇస్రో ఛైర్మన్‌గా ఉన్నది కస్తూరి రంగనే. 1969లో ఆయన లక్ష్మిని వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు సంతానం. శుక్రవారం ఉదయం ఆయన తుది శ్వాస విడిచినట్లు కుటుంబసభ్యులు వెల్లడించారు. కస్తూరిరంగన్ 1990-1994 వరకు యూఆర్ఎసీ డైరెక్టర్‌గా పనిచేశారు. అనంతరం ఆయన 9 ఏళ్లపాటు- (1994-2003) ఇస్రో ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఆయన హయాంలో ఇస్రో తొలి లూనార్ మిషన్‌కు అడుగులు పడ్డాయి. జేఎన్‌యూ ఛాన్సలర్‌గా, కర్ణాటక నాలెడ్జ్ కమిషన్ ఛైర్మన్‌గా కస్తూరిరంగన్ పనిచేశారు. 2003-09 మధ్య రాజ్యసభ సభ్యుడిగానూ ఉన్నారు. అంతేకాకుండా ప్రణాళికా సంఘం సభ్యుడిగానూ సేవలందించారు. అలాగే, 2004 నుంచి 2009 మధ్య కాలంలో బెంగళూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్‌కు డైరెక్టర్‌గా పనిచేశారు.

# లష్కరే టాప్ కమాండర్ అల్తాఫ్ లిల్లీ హతం

**శ్రీనగర్- నీలగిరివార్త :** పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో జమ్ముకశ్మీర్ అంతటా భద్రతా బలగాలు ఉగ్రవాదుల కోసం వేట మొదలు పెట్టారు. ఉగ్రమూకల కోసం రాష్ట్రమంతటా జల్లెడ పడుతున్నాయి. తాజాగా లష్కరే టాప్ కమాండర్ అల్తాఫ్ లిల్లీని భద్రత బలగాలు మట్టుబెట్టాయి. బందీపోరాలో అల్తాఫ్ ఉన్నట్లు- సమాచారం తెలిసింది. దీంతో శుక్రవారం ఉదయం ఆర్మీ-పోలీసులు జంటగా ఆపరేషన్ నిర్వహించారు. ఈ క్రమంలో ఎన్‌కౌంటర్ జరిగింది. ముందు ఓ ఉగ్రవాది ఈ ఎన్‌కౌంటర్‌లో గాయపడ్డాడు. ఆ తర్వాత భద్రతా బలగాల్లో ఓ అధికారికి బులెట్ తగిలింది. ఈ క్రమంలో భద్రతా బలగాలు అల్తాఫ్‌ను మట్టుబెట్టాయి.

# పాక్ పౌరులు దేశం విడిచి వెళ్లాలి

**ప్రకటన విడుదల చేసిన డిజిపి**

**హైదరాబాద్- నీలగిరివార్త :** తెలంగాణలో వీసాలతో ఉన్న పాక్ పౌరులు వెంటనే దేశం విడిచి వెళ్లాలని, లేకుంటే చట్టప్రకారం చర్యలు తప్పవని డిజిపి హెచ్చరించారు. పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాకిస్తాన్‌ను అన్ని రకాలుగా దెబ్బ కొట్టడానికి సిద్ధమైంది. ఇందులో భాగంగా పాకిస్తానీల వీసాలను రద్దు చేసింది. 48 గంటల్లో పాకిస్తానీలు దేశం వదలి వెళ్లిపోవాలని ఆదేశించింది. ఇక, తెలంగాణ పోలీసులు శాఖ కూడా వీసాల రద్దు నేపథ్యంలో రాష్ట్రంలో ఉంటున్న పాకిస్తానీలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు తెలంగాణ డీజీపీ జితేందర్ శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రకటనలో ..తెలంగాణలో ఉన్న పాకిస్తానీలు వెంటనే తమ దేశానికి వెళ్లిపోవాలి. పాకిస్తానీల వీసాలు 27 తర్వాత పనిచేయవు. మెడికల్ వీసాల మీద ఉన్నవారికి ఏప్రిల్ 29 వరకు మాత్రమే గడువు ఉంది. లాంగ్ టర్మ్ వీసాలు కలిగిన వారికి ఈ నిబంధన వర్తించదు. పాకిస్తానీలు తమ దేశానికి అటారి బార్డర్ నుంచి వెళ్లొచ్చు. ఈనెల 30 వరకు అటారి బార్డర్ తెరుచుకుని ఉంటుంది. కేంద్ర ప్రభుత్వ నిబంధనలు ప్రకారం పాకిస్తానీలు తమ దేశానికి వెళ్లిపోవాల్సిందే. ఒకవేళ అక్రమంగా తెలంగాణలో ఉంటే న్యాయపరంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# జేబులు నింపుకునేందుకే కాళేశ్వరం

మొదటిపేజీ తరువాయి..

ధ్వజమెత్తారు. ఎన్‌డీఎస్‌ఏ రిపోర్టు రావడంతో బీఆర్‌ఎస్‌పై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై నేషనల్ డ్యామ్ సేఫ్టీ ఆథారిటీ ఇచ్చిన నివేదికను చూసి బీఆర్‌ఎస్ నేతలు సిగ్గు పడాలంటూ మండిపడ్డారు. కాళేశ్వరంతో అద్భుతాలు సృష్టిస్తున్నామని చెప్పి లక్ష కోట్ల ప్రాజెక్ట్ కట్టారని.. ఎన్‌డీఎస్‌ఏ నివేదిక చూసి బీఆర్‌ఎస్ సిగ్గుపడాలన్నారు. 'మీరే డిజైన్ చేశారు.. మీరే కట్టారు.. మీరుండగానే కూలిపోయింది' అని తెలిపారు. మేడిగడ్డ సుందిళ్ళ నిరుపయోగంగా ఉన్న రికార్డు స్థాయిలో పంటలు పండాయని తెలిపారు. అబద్ధాలు తప్పులపై బతకాలని బీఆర్‌ఎస్ అనుకుంటోందని.. అది కుదరదని స్పష్టం చేశారు. నిర్మాణం చేసిన వాళ్ళు.. చేయించిన వాళ్ళు రైతులకు ద్రోహం చేశారని ఆరోపించారు. ఎన్‌డీఎస్‌ఏను రేవంత్ రెడ్డినో.. నేనో వేసింది కాదు. దేశంలో బెస్ట్ ఎక్స్‌పర్ట్స్ ఎన్‌డీఎస్‌ఏలో ఉన్నారు. మీరు అధికారంలో ఉన్నప్పుడే ఎన్‌డీఎస్‌ఏ వచ్చిందని చెప్పుకొచ్చారు. కాళేశ్వరంతో అద్భుతాలు సృష్టిస్తున్నాము అని చెప్పి లక్ష కోట్ల ప్రాజెక్ట్ కట్టారు..కాళేశ్వరం రైతుల కోసం కాదు జేబులు నింపుకునేందుకు కట్టారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు.

# ఉగ్రదాడిపై అసోం ముస్లిం ఎమ్మెల్యే ప్రేలాపనలు

**దేశద్రోహం కింద అరెస్ట్ చేసిన పోలీసులు**

**గౌహతి- నీలగిరివార్త :** అసోం ముస్లిం ఎమ్మెల్యే ఒకరు కాశ్మీర్ ఉగ్రదాడిపై పిచ్చికూతలు కూశాడు. దానికి అతడిని వెంటనే అరెస్ట్ చేసి అదుపులోకి తీసుకున్నాడు. ఉగ్రవాదులకు మద్దతగా చేసిన వ్యాఖ్యలపై ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. జమ్ము కశ్మీర్‌లోని పహల్గాంలో మంగళవారంజరిగిన ఉగ్రదాడి గురించి అందరికీ తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చిన ముష్కరులు పర్యటకులపై కాల్పులు జరపగా.. మొత్తంగా 28 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 20 మంది వరకు గాయపడ్డారు. ఈ ఉగ్రదాడిని భారత్‌తో పాటు ప్రపంచ దేశాలు ఖండిస్తున్నాయి. కానీ.. ఈ దాడిపై అస్సాంలో విపక్ష పార్టీ ఏఐయూడీఎఫ్ ఎమ్మెల్యే అమినుల్ ఇస్లామ్ పాకిస్థాన్‌కు మద్దతు పలికాడు. ప్రస్తుత పెహల్గామ్ ఉగ్రదాడి, అంతకుముందు 2019లో జరిగిన పుల్వామా ఉగ్రదాడి ఘటనలను ప్రభుత్వ కుట్రలో భాగమేనని దుర్మార్గపు వ్యాఖ్యలు చేశాడు. దీంతో పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. ఎమ్మెల్యే అమినుల్ ఇస్లామ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆయనపై దేశదోహ్రం కేసు నమోదు చేసినట్లు- సీఎం హిమంత బిశ్వ శర్మ వెల్లడించారు. బీఎన్ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదైంది. మరోవైపు.. అమినుల్ వ్యాఖ్యలపై ఏఐయూడీఎఫ్ పార్టీ స్పందించింది. ఇతను చేసిన వ్యాఖ్యలతో తమకు ఎలాంటి సంబంధం లేదని.. ఈ వ్యాఖ్య తన వ్యక్తిగతమని చెప్పుకొచ్చింది. పాకిస్థాన్‌కు వత్తాసు పలుకుతూ మాట్లాడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అస్సాం హిమంత బిశ్వ శర్మ హెచ్చరించారు.

# జపాన్ నుంచి వచ్చిన సీఎం రేవంత్

**పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు స్వాగతం**

**ప్రత్యేకప్రతినిధి - నీలగిరివార్త :**


జపాన్ దేశ పర్యటన ముగించుకుని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకున్న ముఖ్యమంత్రికి పలువురు ఎంపీలు,ఎమ్మెల్యేలు,సలహాదారులు కార్పొరేషన్ చైర్మన్లు,ఇతర ప్రతినిధులు స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి రేవంత్ నేతృత్వం లోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం ఏప్రిల్ నెల 16 నుంచి ఏడు రోజుల పాటు జపాన్ దేశంలో పర్యటించింది. ఈ పర్యటనలో రాష్ట్రానికి 12,062 కోట్ల రూపాయల పెట్టుబడులకు సంబంధించి వివిధ కంపెనీలతో ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుంది. పలు రంగాల్లో సహకారం, సాంకేతిక భాగస్వామ్యం కోసం చర్చలు జరిపింది. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసేందుకు మారుబెనీ కంపెనీతో ఒప్పందం చేసుకున్నారు. ఈ ఒప్పందంలో మొత్తం అంచనా పెట్టుబడి రూ. 5 వేల కోట్లుగా కాగా తొలుత వెయ్యి కోట్లతో ప్రారంభ పెట్టుబడి పెట్టేందుకు ఒప్పందం చేసుకున్నారు ఈ ప్రాజెక్టు ద్వారా తెలంగాణ యువతకు ప్రత్యక్షంగా పరోక్షంగా 30 వేల ఉద్యోగాలు రానున్నాయి. ఇక, జపాన్ దేశంలో తెలంగాణ యువతకు 500 ఉద్యోగ నియామకాలకు టామ్ కామ్, టెర్న్, రాజ్ గ్రూప్ సంస్థల మధ్య ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం తెలంగాణ యువతకు ఉద్యోగాలు ఇచ్చేందుకు ఆ సంస్థ అంగీకారం తెలిపింది. మరోవైపు, రుద్రారంలో రూ. 562 కోట్లతో ఎలక్ట్రికల్ పరికరాల తయారీ ఫ్యాక్టరీని నెలకొల్పేందుకు తోషిబా ట్రాన్స్ మిషన్,డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్ ఇండియాతో జపాన్ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి టీం ఒప్పందం చేసుకుంది. రూ. 10,500 కోట్ల పెట్టుబడితో హైదరాబాద్‌లో ఇంటెలిజెన్స్ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటు చేసేందుకు ఎన్టీటీ డేటా, నెయిసా కంపెనీలతో అంగీకారం కుదుర్చుకుంది.



# అమెరికా కోసమే నానా గడ్డీ కరిచాం

- ఉగ్రవాదులను అందుకే పెంచి పోషించాం
- పాక్ రక్షణమంత్రి ఖవాజా సంచలన వ్యాఖ్యలు

**లాహోర్ :** తమ గడ్డపై ఉగ్రవాదులే లేరంటూ ప్రగల్భాలు పలికిన పాకిస్థాన్ ఇప్పుడు అసలు నిజాలను బయటపెట్టింది అమెరికా కోసం అడ్డమైన గడ్డీ కరిచామని పేర్కొంది. ఉగ్ర సంస్థలకు నిధులు, ఉగ్రవాదులకు శిక్షణ నిజమే నంటూ స్వయంగా ఆ దేశ రక్షణ మంత్రే అంగీకరించారు. ఓ అంతర్జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన చేసిన వ్యాఖ్యలు దాయాది దేశం పాక్ ఇంతకాలం దాస్తూ వచ్చిన నిజాలను ప్రపంచానికి చెప్పకనే చెప్పేసింది. ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చిందీ ఎలా అన్న నీచబుద్ధిని బయటపెట్టాయి. అయితే, అమెరికాకోసమే తాము ఉగ్రవాదులను పెంచి పోషించామంటూ ఆ మంత్రి వ్యాఖ్యానించడం గమనార్హం. పహల్గాం దాడి తర్వాత భారత్‌తో నెలకొన్న ఉద్రిక్తతలపై పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ఉగ్ర సంస్థలకు నిధుల సమీకరణ, ఉగ్రవాదులకు శిక్షణ, మద్దతు వంటివి పాక్ చాలాకాలంగా చేస్తోంది.. దీనిపై మీ స్పందన ఏంటని జర్నలిస్టు ప్రశ్నించారు. దీనికి ఖవాజా బదులిస్తూ.. అమెరికా, బ్రిటన్ సహా పశ్చిమదేశాల కోసమే మూడు దశాబ్దాల పాటు మేం ఈ చెత్త పనులన్నీ చేస్తున్నాం. అయితే అది పొరబాటు అని అర్థమైంది. దానివల్ల పాక్ చాలా ఇబ్బందులు పడింది. సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకంగా జరిగిన యుద్ధంలో మేం చేరకపోయి ఉంటే.. పాక్‌కు తిరుగులేని ట్రాక్ రికార్డ్ ఉండేదని అన్నారు. ఇదే ఇంటర్వ్యూలో లష్కరే తోయిబా గురించి ప్రస్తావించారు. అది పాత పేరు అని, ఇప్పుడు తమ దేశంలో దాని ఉనికిలేదని అన్నారు. మరోవైపు, ఉద్రిక్తతల నేపథ్యంలో సరిహద్దుల్లో పాక్ తన బలగాలను పెంచుతున్నట్లు తెలుస్తోంది. అఫ్గానిస్థాన్ సరిహద్దులతో పాటు- బలోచిస్థాన్‌లో ఉన్న మిలిటరీ సిబ్బందిని నియంత్రణ రేఖ వద్దకు పంపిస్తున్నట్లు కథనాలు వెలువడుతున్నాయి. అటు- జవాన్ల సెలవులను కూడా పాక్ మిలిటరీ రద్దు చేసినట్లు సమాచారం. కొత్త సెలవులను ఆమోదించొద్దని కార్ప్స్ కమాండర్లను ఆదేశించినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. పహల్గాంలోని బైసరన్ లోయలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు పాశవిక దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడి వెనక 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' హస్తం ఉన్నట్లు భద్రతా వర్గాలు అనుమానిస్తున్నాయి.



ఇది పాక్ కేంద్రంగా ఉన్న లష్కరే తోయిబాకు అనుబంధ సంస్థ. దీన్ని భారత ప్రభుత్వం గతంలోనే ఉగ్ర సంస్థగా ప్రకటించింది. అయితే ఉగ్రకుట్రలో పాల్గొన్న వారిని స్వాతంత్ర్య సమరయోధులుగా అభివర్ణించిన ఆయన అభాసు పాలయ్యాడు. ఈ వ్యాఖ్యలపై దేశ, విదేశాల్లో తీవ్రనిరసనలు వచ్చాయి.

# కాంగ్రెస్‌ను, మోడీని ప్రశ్నిస్తూనే ఉంటాం

- హామీలపై కాంగ్రెస్‌ను నిలదీస్తాం
- ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

**నిజామాబాద్- నీలగిరివార్త :**

వరంగల్ రజతోత్సవ సభో కాంగ్రెస్, బిజెపిల హామీలను వారి మోసాలను నిలదీస్తామని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. ఎన్నికల సమయంలో ఈ రెండు పార్టీలు ఇచ్చిన హామీలపై కాంగ్రెస్‌ను,మోడీని ప్రశ్నిస్తూనే ఉంటామని ప్రశాంతరెడ్డి అన్నారు. కెసిఆర్ పాలన, మోడీ పాలనపై ప్రజల్లో చర్చ జరగాలన్నదే తమ లక్ష్యమని వేముల అన్నారు. వ్యవసాయానికి కెసిఆర్ ప్రభుత్వం 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్తును అందించిందని, ఇప్పుడు కాంగ్రెస్ ఎందుకు అందించలేక పోతున్నదని ఆయన అన్నారు. కేంద్రంలోని బిజెపి గ్యాస్ రాయితీ తగ్గించి.. ఎరువులు, యూరియా ధరలు పెంచిందన్నారు. భాజపా సోషల్ మీడియా తప్పుడు ప్రచారాన్ని సమష్టిగా తిప్పికొట్టాలన్నారు. బిజెపి అధికారంలో ఉన్న ఏ రాష్ట్రమూ బాగుపడ్డ దాఖలాలు లేవన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ పేరుతో భ్రమపెట్టడం అలవాటు చేసుకున్నారని అన్నారు. రైతురాజ్యం రావాలని,



దీనికోసం అందరూ కలిసిరావాలని కెసిఆర్ ఇచ్చిన పిలుపుతో ఇప్పుడు మళ్లీ చర్చ మొదలయ్యిందని అన్నారు. కాంగ్రెస్ పాలనతో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని అన్నారు. తెలంగాణలో రైతులకు ఇప్పుడు కష్టం వచ్చి పడిందని అన్నారు. గతంలో కెసిఆర్ తీసుకున్న నిర్ణయాల కారణంగా నీటి తీరువా లేదు. విద్యుత్తు చార్జీలు లేవు. ధాన్యం కూడా ప్రభుత్వమే కొన్నది. ఆనాడు రైతులు కెసిఆర్‌ను ఎంతగా ఆదరించారో చూస్తే తెలిసిందన్నారు. స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయం సాధిస్తుందని, కాంగ్రెస్‌పై పోరాటం ఉధృతం చేస్తామని అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఎగ్గొట్టేందుకు యత్నిస్తున్న తీరును నిలదీయాలని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో ఆశలు రేకెత్తించేలా అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిందని తెలిపారు. వందరోజుల్లో హామీలు అమలుచేస్తామని చెప్పిన కాంగ్రెస్..ఏడాదిన్నర దాటుతున్నా వాటి విషయంలో ఎక్కడ వేసిన అక్కడే గొంగళి అక్కడే అన్న చందంగా మారిందన్నారు.ఎన్నిసార్లు అబద్దాలు చెప్పుకుంటూ రైతులను ఆగం చేస్తారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం మినహా ఏ ఒక్క హామిని సరిగ్గా అమలుచేసిన దాఖలాలు లేవన్నారు. గ్రామాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు కేసీఆర్ సైనికుల్లా పనిచేయాలని వేముల సూచించారు. పసుపుబోర్డు, మద్దతు ధర ఇప్పిస్తానని మోసం చేసిన అర్వింద్‌కు బుద్ధి చెప్పాలన్నారు. అబద్దాలు చెబుతున్న కాంగ్రెస్, బీజేపీలకు గుణపాఠం చెప్పకపోతే ఇంకా ఆగం చేస్తారని అన్నారు. వరంగల్ సభతో ప్రజలకు వాస్తవాలు తెలియచేస్తామని అన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎంఐఎం విజయం

**ఎంఐఎం మీర్జా రియాజ్‌కు 63, బీజేపీ అభ్యర్థి గౌతమ్‌రావుకు 25 ఓట్లు**

**ప్రత్యేకప్రతినిధి - నీలగిరివార్త :**

హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎంఐఎం అభ్యర్థి మీర్జా రియాజ్ ఉల్ హాసన్ విజయం సాధించారు. మీర్జా రియాజ్‌కు 63 ఓట్లురాగా బీజేపీ అభ్యర్థి గౌతమ్ రావుకు 25 ఓట్లు వచ్చాయి. 38 ఓట్ల మెజార్టీతో ఎంఐఎం అభ్యర్థి గెలుపొందారు. క్రాస్ ఓటింగ్‌పై ఆశలు పెట్టుకున్న బీజేపీకి నిరాశ ఎదురైంది. తమకున్న 25 ఓట్లు మాత్రమే బీజేపీకి పోలయ్యాయి. ఎంఐఎంకు చెందిన 49, కాంగ్రెస్‌కు చెందిన 14 ఓట్లు కలిపి 63 ఓట్లు ఎంఐఎం అభ్యర్థికి పోలయ్యాయి. దీంతో ఆ పార్టీ అభ్యర్థి మీర్జా రియాజ్ ఉల్ హాసన్ గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎంఎస్.ప్రభాకర్ పదవీ కాలం మే 1వ తేదీతో ముగియనున్న నేపథ్యంలో ఈ ఎన్నిక నిర్వహించారు హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను శుక్రవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం లోని పన్వర్ హాల్‌లో నిర్వహించారు. ఈ నెల 23న జరిగిన ఎన్నికల్లో 78.57 శాతం పోలింగ్ నమోదు అయింది. మొత్తం 112 ఓట్లకు గాను 88 ఓట్లు పోలయ్యాయి. 66 మంది కార్పొరేటర్లు, 22 మంది ఎక్స్ అఫిషియో సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్‌లో బీజేపీ, కాంగ్రెస్, ఎంఐఎం కార్పొరేటర్లు, ఎక్స్ ఆఫీషియో సభ్యులు పాల్గొన్నారు. ఓటింగ్‌కు బీఆర్ఎస్ కార్పొరేటర్లు దూరంగా ఉన్నారు. 22ఏళ్లుగా వరుసగా ఏకగ్రీవమవుతున్న ఈ ఎమ్మెల్సీ స్థానానికి ఈ దఫా జరిగిన ఎన్నికల్లో ఎంఐఎం గెలుపొందింది.

**ఆ మూడు పార్టీలు ఒక్కటే : బీజేపీ అభ్యర్థి గౌతమ్ రావు**

హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ ఓడినప్పటికి ఎంఐఎం, కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటేనన్న సంగతిని ప్రజలకు తెలియచెప్పడంలో విజయం సాధించామని బీజేపీ అభ్యర్థి గౌతమ్ రావు అన్నారు. బీఆర్ఎస్ కార్పొరేటర్లను ఓటు వేయకుండా అడ్డుకున్న ఎంఐఎంను ఎలక్షన్ కమిషన్ ఎందుకు రద్దు చేయవద్దని తాను ప్రశ్నిస్తున్నానన్నారు. రాజ్యాంగ బద్ధ ప్రజాస్వామిక వ్యవస్థ లో బీఆర్ఎస్ ఎన్నికల బహిష్కరణ సమర్థనీయం కాదన్నారు. ఎన్నికల్లో సహకరించిన బీజేపీ నాయకత్వానికి అందరికీ ధన్యవాదాలని చెప్పారు. తనకు ఓటేసిన కార్పొరేటర్లు, ఎక్స్‌అఫీసియో సభ్యులకుగౌతమ్ రావు కృతజ్ఞతలు తెలిపారు.

# పాక్ పౌరుల జాబితా పంపండి

మొదటిపేజీ తరువాయి..

పంపించాలని కోరారు. అప్పుడే వారి వీసాల రద్దుకు అవకాశం ఉంటుందన్నారు. గతంలో భారత్ సార్క్ వీసా పొడిగింపు పథకం కింద చాలా మంది పాక్ జాతీయులకు భారత్‌లో పర్యటించే అవకాశాలను కల్పించారు. ఈ ప్రోగ్రామ్ కింద భారత్‌లో ఉన్న ఎవరైనా సరే 48 గంటల్లో దేశాన్ని వీడాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. పహల్గాంలో ఉగ్రదాడి అనంతరం భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఇరు దేశాలు పోటా పోటీగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాయి. అలాంటి వేళ దేశంలోని వివిధ రాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్థాన్ జాతీయులను వెంటనే వెనక్కి పంపాలని కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకొంది. దాంతో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. శుక్రవారం దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆయన స్వయంగా ఫోన్ చేసి.. వారికి ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. మీ మీ రాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్థానీయులను గుర్తించి.. వారిని వెంటనే పాకిస్థాన్ పంపాలని సూచించారు. మరోవైపు పహల్గాం ఉగ్రదాడిలో పాకిస్థాన్ ప్రమేయం ఉందని భారత్ తగిన ఆధారాలను సేకరించింది. అందుకు సంబంధించిన ఆధారాలను ఇప్పటికే వివిధ దేశాలకు చెందిన విదేశీ కార్యదర్శులకు భారత విదేశీ వ్యవహారాల కార్యదర్శి విక్రమ్ మిస్రీ అందజేశారు. మరోవైపు భారత్‌లో పర్యటిస్తున్న పాకిస్థానీయులు 48 గంటల లోపు దేశం విడిచివెళ్లాలంటూ ఆదేశించింది. దీంతో ఇప్పటికే భారత్‌లో వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తున్న పాకిస్థానీయులు.. స్వదేశం వెళ్లేందుకు అటారీ సరిహద్దు వద్ద క్యూ కట్టారు. అలాగే దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న పాకిస్థానీయులను సైతం భారత్‌ను పంపేందుకు కేంద్రం కసరత్తు చేస్తోంది. అందులోభాగంగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఫోన్ చేసి.. కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని వివరించారు. జమ్మూ కాశ్మీర్‌లో అనంతనాగ్ జిల్లాలోని పహల్గాంలో ఉగ్రదాడి కారణంగా 26 మంది మరణించారు. ఈ నేపథ్యంలో ఈ ఘటనపై కేంద్రం సీరియస్ అయింది. అందులోభాగంగా పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆ క్రమంలో భారత్‌లో పర్యటిస్తున్న పాకిస్థానీయులకు జారీ చేసిన వీసా గడువు ఏప్రిల్ 27వ తేదీతో ముగిస్తుందని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఈ లోపు వారంతా దేశం వీడి వెళ్లవలసి ఉంటుందని పేర్కొంది. దీంతో భారత్‌లో పర్యటిస్తున్న అనేక మంది పాకిస్థాన్ జాతీయులు పంజాబ్‌లోని అటారీ వాఘా సరిహద్దు ద్వారా తమ దేశానికి తిరిగి ప్రయాణమయ్యారు. తమ బంధువులను కలుసుకునేందుకు తాము 45 రోజుల వీసా గడువుపై భారత్‌కు వచ్చామని వారు పేర్కొన్నారు. అంతేకాదు.. ఈ ఉగ్రదాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. కేంద్రం ఆదేశాల నేపథ్యంలో అటారీ-వాఘా సరిహద్దును అధికారులు మూసివేసిన విషయం విదితమే. అలాగే న్యూఢిల్లీలోని పాకిస్థాన్ రాయబారీ కార్యాలయంలోని దౌత్యవేత్తతోపాటు- మిగిలిన అధికారులు దేశం వీడి వెళ్లాలని ఆదేశించింది. అందుకోసం వారికి వారం రోజుల గడువు విధించింది. ఏప్రిల్ 22వ తేదీ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మరణించారు. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ విషయంలో భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాకిస్థాన్‌కు సింధు జలాలను నిలిపివేసింది. అలాగే అటారీ సరిహద్దును మూసి వేసింది. ఈ ఘటన జరిగిన వెంటనే ప్రధాని మోదీ అధ్యక్షతన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశమైంది. దాదాపు 3 గంటల పాటు- జరిగిన ఈ భేటీలో కీలక నిర్ణయాలు తీసుకొంది.

# సిద్దిపేటకు తెలంగాణకు పేగుబంధం

మొదటిపేజీ తరువాయి..

చేసిందన్నారు. 14 ఏండ్ల ఉద్యమం, పదేండ్ల ప్రభుత్వం, ఇప్పుడు ఏడాదిన్నర ప్రతిపక్షం.. ఏ పాత్ర అయినా బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ పక్షమేనని స్పష్టం చేశారు. లంకలో రావణుడి అరాచకాలను అరికట్టడానికి ఆనాడు రామదండు కదిలింది. నేడు మన రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ఎదిరించడానికి ఈ గులాబీ దండు కదిలిందని చెప్పారు. 'కాశ్మీర్‌లోని పెహల్గాం ఉగ్రదాడిలో మరణించిన వారికి 2 నిమిషాలు శ్రద్ధాంజలి ఘటిద్దాం. ఈరోజు మన సిద్దిపేట నుంచి పాదయాత్రలో బయలుదేరిన విద్యార్థి యువ మిత్రులకు, ఉద్యమకారులకు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అందరికీ శిరస్సు వంచి నమస్కారం తెలియజేస్తున్నా. 44 డిగ్రీల ఎండను కూడా లెక్క చేయకుండా 1500 మంది ఈనెల 27న వరంగల్‌లో జరగబోయే పార్టీ రజతోత్సవం కోసం స్వచ్ఛందంగా తరలివచ్చిన మీకు హృదయపూర్వక శుభాకాంక్షలు.

# అటెన్షన్

మొదటిపేజీ తరువాయి..

దుస్సాహసానికి ఒడిగట్టింది. పహల్గామ్ ఉగ్ర దాడి తర్వాత పాకిస్థాన్‌పై భారత్ చాలా కఠిన నిర్ణయాలు తీసుకుంటోంది. ఇప్పటికే సింధు జలాలను నిలిపివేసింది. అలాగే పాక్ వీసాలను రద్దు చేసింది. అంతేకాకుండా పాక్ బోర్డర్‌ను నిలిపివేయడం వంటి కఠిన నిర్ణయాలు తీసుకుంది. భారత్ తీసుకుంటున్న పరిణామాలతో పాక్ భయాందోళనకు గురవుతోంది. దీంతో భారత్‌పై కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది. అందుకు తగ్గట్టుగా భారత్ కూడా తిప్పికొట్టేందుకు సిద్ధపడుతంది. మంగళవారం పహల్గామ్ ఉగ్ర దాడిలో దాదాపు 26 మంది చనిపోగా.. పదుల కొద్దీ గాయాలు పాలయ్యారు. ఇక మృతదేహాలను ఆయా ప్రాంతాలకు అధికారులు తరలించారు. ఈ దాడిలో 5-6 ఉగ్రవాదులు పాల్గొన్నట్టుగా తెలుస్తోంది. ఈ ముష్కరులకు స్థానికులు కూడా సపోర్ట్ చేసినట్లు వార్తలు వినిపిస్తున్నాయి.

# నోవాటెల్‌లో భారత్ సమ్మిట్ ప్రారంభం

మొదటిపేజీ తరువాయి..

విదేశీ ప్రతినిధులు మంత్రముగ్ధులయ్యారు. భారత్ సమ్మిట్ - 2025 లో డెలిగేట్స్ సదస్సులో సమాచార పౌర సంబంధాలు, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిపాల్గొన్నారు. ఎంపీ లు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఫిన్ ల్యాండ్, థాయ్ లాండ్, బ్రిటన్ తదితర దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. మాజీ కేంద్ర మంత్రి దిగ్విజయ్ సింగ్ ఈ.సదస్సుకు సమన్వయ అధికారిగా వ్యవహరించారు.

# దేశాన్ని చీల్చడమే ఉగ్రవాదుల లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

రాహుల్ క్షతగాత్రుల గురించి వాకబు చేయడానికి బాదామిబాఘ్ కంటోన్మెంట్‌లో ఆర్మీ 92 బేస్ ఆసుపత్రిని సందర్శించారు. 'క్షతగాత్రుల్లో ఒకరిని పరామర్శించాను. తక్కినవారు వెనుకకు వెళ్లిపోయినందున వారిని కలుసుకోలేకపోయాను. కుటుంబ సభ్యులను కోల్పోయిన ప్రతి ఒక్కరికీ నా సానుభూతి. దేశం సంఘటితంగా నిలుస్తున్నదని ప్రతి ఒక్కరికీ తెలియాలని అనుకుంటు-న్నా' అని రాహుల్ చెప్పారు. గురువారం ఢిల్లీలో జరిగిన అఖిల పక్ష సమావేశం గురించి రాహుల్ ప్రస్తావిస్తూ, మొత్తం ప్రతిపక్షాలు ఉగ్ర దాడిని ఖండించాయని, ప్రభుత్వానికి దన్నుగా ఉన్నాయని తెలిపారు. రాహుల్ జెకె లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాను, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాను కూడా కలుసుకున్నారు. పహల్‌గామ్‌లో పరిణామాల గురించి ఆయనకు వారిద్దరు వివరించారు. 'మా పార్టీ వారికి మద్దతు ఇవ్వబోతున్నదని వారిద్దరికీ హామీ ఇచ్చాను' అని రాహుల్ తెలియజేశారు. రాహుల్ అంతకుముందు వర్తకుల ప్రతినిధివర్గాన్ని, విద్యార్థుల నాయకులను, పర్యాటక రంగానికి సంబంధించినవారిని కలుసుకున్నారు.

# ఊపిరి పోయని హెల్త్‌కార్డులు!

మొదటిపేజీ తరువాయి..

లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగుల హెల్త్ కార్డుల విషయంలో ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని టీజీవో అధ్యక్షుడు శ్రీనివాస్ రావు అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులను ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నాయన్నారు. కేసీఆర్ తన ప్రభుత్వ హయాంలో ఉద్యోగుల మనో ధైర్యం మీద దెబ్బతీశారని, ఉద్యోగ సంఘాలు తమ పరపతిని కోల్పోయాయని అన్నారు. దీంతో ఇప్పటికీ ఉద్యోగులు మనో ధైర్యంతో ముందడుగు వేయలేని పరిస్థితి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఉద్యోగులకు వైద్యసేవలతో పాటు, ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలు కూడా సరిగ్గా రావడం లేదని శ్రీనివాస్‌రావు తెలిపారు. ఇన్సూరెన్స్ కాంపోనెంట్ ఈహెచ్ఎస్‌లో అన్నింటికీ వైద్య సేవలు అందడం లేదని ఉద్యోగ సంఘాలనాయకులుచెబుతున్నారు కార్డుదారులు కార్పొరేట్ హాస్పిటల్స్ కు వెళితే లోనికి కూడా రానీయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగుల హెల్త్ కార్డుల విషయంలో ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని టీజీవో అధ్యక్షుడు శ్రీనివాస్ రావు అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులను ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నాయన్నారు. కేసీఆర్ తన ప్రభుత్వ హయాంలో ఉద్యోగుల మనో ధైర్యం మీద దెబ్బతీశారని, ఉద్యోగ సంఘాలు తమ పరపతిని కోల్పోయాయని అన్నారు. దీంతో ఇప్పటికీ ఉద్యోగులు మనో ధైర్యంతో ముందడుగు వేయలేని పరిస్థితి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఉద్యోగులకు వైద్యసేవలతో పాటు, ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలు కూడా సరిగ్గా రావడం లేదని శ్రీనివాస్‌రావు తెలిపారు. ఇన్సూరెన్స్ కాంపోనెంట్ కింద తాము కొంత సొమ్ము చెల్లిస్తామన్నా గత ప్రభుత్వం పట్టించుకోలేదని టీఎన్జీవో సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి రాయికంటి ప్రతాప్ అన్నారు. తమ ఉద్యోగులకు వైద్య సేవలు అందించడానికి రూ.1000 కోట్లు అవసరం అవుతాయని, తమ వేతనాల నుంచి రూ.400 కోట్లు ఇస్తామని, మిగిలిన 600 కోట్లు గవర్నమెంట్ కాంపోనెంట్ కింద చెల్లించి స్కీమ్‌లు అమలు చేయాలని కోరినా నాటి ప్రభుత్వం పట్టించుకోలేదని ప్రతాప్ ఆవేదన వ్యక్తం చేశారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు


శనివారం 26-4-2025





## పెద్దఅంబర్ పేట్ మున్సిపల్ కమిషనర్‌గా రవీందర్ రెడ్డి

### శుభాకాంక్షలు తెల్పిన మాజీ మున్సిపల్ చైర్మన్ జయశ్రీ రాజు



ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త

పదోన్నతి పొందిన పెద్ద అంబర్ పేట్ మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డికి తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పండుగల జయశ్రీ రాజు శుక్రవారం శుభాకాంక్షలు తెలిపారు. పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీలో గ్రేడ్ – 3 కమిషనర్ గావిధులునిర్వహిస్తున్న సింగిరెడ్డి రవీందర్ రెడ్డి గ్రేడ్ – 2 కమిషనర్ గా పదోన్నతి పొందారు. అదేవిధంగా తుర్క యాంజాల్ మున్సిపాలిటీ ఇంచార్జ్ కమిషనర్‌గా అదనపు భాద్యతలు చేపట్టిన సందర్భంగా పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ తాజా మాజీ చైర్ పర్సన్ పండుగల రాజు జయశ్రీ శుక్రవారం ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం శాలువా కప్పి సన్మానించారు. అదేవిధంగా గత కొన్ని రోజులుగా సెలవులపై వెళ్లిన మున్సిపాలిటీ డీఈ శివానందం తిరిగి విధులకు హాజరైన సందర్భంగా పండుగల రాజు జయశ్రీ ఆయనకు స్వాగతం పలికారు.

## ప్రపంచ మలేరియా దినోత్సవ ర్యాలీ

మార్కాపురం, ఏప్రిల్ 25,నీలగిరివార్త ప్రతినిధి:





మార్కాపురం పట్టణం లోని స్థానిక పట్టణ ఆరోగ్య కేంద్రం నందు ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ర్యాలీ మరియు అవగాహన సదస్సు ఉప జిల్లా ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ పద్మావతి మాట్లాడుతూ మలేరియా వ్యాధి వ్యాప్తి నివారణ గురించి వివరించడం జరిగింది. డాక్టర్ శ్రావణతేజ మా ట్లాడుతూ మలేరియా నివారణ కు తీసుకో వలసిన జాగ్రతలు వివరిస్తూ దోమ తెరలు వాడాలని, ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు కుట్టకుండా పొడుగు చేతుల చొక్కాలు తొడుక్కోవాలని తెలియజేశారు. మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ ఆర్ నాగేంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలలో మురికి నీటి గుంటలు, చెత్త చెదారం లేకుండా చూసుకోవాలని, మురికి నీటి కాల్వలలో దోమలు పెరగకుండా ఉండాలంటే కిరోసిన్ గానీ, మడ్డి ఆయిల్ గానీ వాడటం ద్వారా దోమలు వృద్ధి చెందకుండా నివారించవచ్చని తెలియజేసారు. మలేరియా జ్వరానికి సరియైన పద్ధతిలో తొందరగా చికిత్స తీసుకోవడం ద్వారా మరణాలను నివారించు కోవచ్చని తెలియజేశారు. ఈకార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్స్ ఎన్. ఆవులయ్య ,బి యశోద టీబీ యూనిట్ స్టాఫ్ పి గోవిందరాజులు, లక్ష్మి రెడ్డి ,పట్టణం లోని ఏ ఎన్ ఎం లు,ఆషా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్ర దాడిని ముక్త కంఠంతో ఖండించాలి : షబ్బీర్ అలీ




కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ ఉగ్రదాడిని ముక్త కంఠంతో ఖండించాలని ప్రభుత్వ సలహాదారు సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీ కోరారు. శుక్రవారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో ముస్లిం మత పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబాలకు దేవుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించాలనీ కోరారు. జమ్మూ కాశ్మీర్ పహాల్గామ్ లోని పర్యటకుల బృందాన్ని లక్ష్యంగా చేసుకొని వారిపై జరిగిన భయంకరమైన ఉగ్రదాడిని ఖండిస్తున్నామన్నారు. ఇది అమానవీయ చర్య అని విచారం వ్యక్తం చేస్తూ.. ఉగ్రవాద దాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నానన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిని బహిరంగంగా కఠినాతి కఠినంగా శిక్షించాలని, కలలో కూడా ఇలాంటి చర్యలకు పాల్పడాలంటే వెన్నులో వణుకు పుట్టే విధంగా శిక్ష అమలు చేయాలనీ కోరారు. ఈ దాడిలో చాలా మంది పర్యాటకులు చనిపోయారనీ, అనేక మంది తీవ్రంగా గాయపడ్డారన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఉగ్రవాదానికి మతం ఉండదని, చిన్న చీమకు కూడా హాని తలపెట్ట వద్దని ఇస్లాం చెప్తుందన్నారు. ప్రభుత్వం ఉగ్రవాదంపై తీసుకునే ఎలాంటి చర్య అయినా సరే మా మద్దతు ఉంటుందన్నారు. మానవత్వం ఉన్నవారు ఎవరైనా సరే ఈ హేయమైన చర్యను ఖండించాల్సిందే అన్నారు.

## తుర్క యంజాల్ మున్సిపాలిటీ ఇంచార్జ్ కమిషనర్‌గా రవీందర్ రెడ్డి



ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త,

తుర్క యంజాల్ మున్సిపాలిటీ ఇంచార్జ్ కమిషనర్ గా సింగిరెడ్డి రవీందర్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ఉన్నతాధికారుల నుండి ఉత్తర్వులు రావడంతో శుక్రవారం ఆయన భాద్యతలు స్వీకరించారు. పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీలో గ్రేడ్ – 2 కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న రవీందర్ రెడ్డి తుర్క యంజాల్ మున్సిపాలిటీ ఇంచార్జ్ కమిషనర్ అదనపు భాద్యతలు చేపట్టారు. ఇదే మున్సిపాలిటీలో కమిషనర్ గా విధులు నిర్వహించిన అమరేందర్ రెడ్డి సెలవులపై వెళ్లడంతో రవీందర్ రెడ్డికి ఇంచార్జ్ భాద్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా కమిషనర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఉన్నతాధికారుల, తాజా మాజీ ప్రజాప్రతినిధుల సమన్వయంతో తుర్క యంజాల్ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

## పటాన్చెరు పట్టణంలోని ముస్లింలు కేంద్ర ప్రభుత్వానికి మద్దతు

**మతదురంకారదాడులకు వ్యతిరేకంగా నినాదాలు**

**భారత్ తీసుకునే ఏ చర్యల కైనా**

**సంపూర్ణమద్దతుతెల్పిన ముస్లింలు**

**ఆదివారం రోజున, అన్ని కాలనీలలో సంఘీభావం**

**తెలిపే క్యాండిల్ ర్యాలీ**



ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త

శుక్రవారం సంగారెడ్డిజిల్లా పటాన్చెరు పట్టణంలోని మసీదుల్లో ముస్లిం సోదరులు ఏకమై భారత్ మాతాకీ జై అంటూ,ఆటంకవాదులు డౌన్డౌన్ అంటూ, హిందూ ముస్లిం భాయి భాయి అంటూ కేంద్ర భారత ప్రభుత్వానికి సంపూర్తి మద్దతు తెలుపుతూ ముస్లిం సహోదరులు సమూహంగా కాశ్మీర్ లో జరిగిన మత దురంకార దాడులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, ఉగ్రవాదుల దాడులు నశించాలని ముస్లింలు సామూహికంగా భారత ప్రభుత్వానికి మద్దతు తెలుపుతూ, భారత్ తీసుకునే ఏ చర్యల కైనా తమ సంపూర్తి మద్దతు ఉంటుందని పటాన్చెరు ముస్లిం మైనార్టీ నాయకుడు ఖయ్యూం మతిన్ అన్నారు. పట్టణంలోని అన్ని కాలనీలలో ముస్లింలందరూ హిందూ ముస్లిం భాయి భాయ్ అంటూ నినాదాలు ఇస్తూ మత సామరస్యాన్ని తెలిపామని అన్నారు. ఆదివారం రోజున అన్ని బస్తీలలో, అన్ని కాలనీలలో కలియ తిరుగుతూ హిందూ ముస్లిం భాయి భాయి అంటూ హిందువులకు సంఘీభావం తెలిపే క్యాండిల్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఖయ్యూం మతిన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లియాఖత్ అలీ, తదితర ముస్లిం పెద్దలు పాల్గొన్నారు అని అన్నారు

శుక్రవారం సంగారెడ్డిజిల్లా పటాన్చెరు పట్టణంలోని మసీదుల్లో ముస్లిం సోదరులు ఏకమై భారత్ మాతాకీ జై అంటూ, ఆటంకవాదులు డౌన్డౌన్ అంటూ, హిందూ ముస్లిం భాయి భాయి అంటూ కేంద్ర భారత ప్రభుత్వానికి సంపూర్తి మద్దతు తెలుపుతూ ముస్లిం సహోదరులు సమూహంగా కాశ్మీర్ లో జరిగిన మత దురంకార దాడులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, ఉగ్రవాదుల దాడులు నశించాలని ముస్లింలు సామూహికంగా భారత ప్రభుత్వానికి మద్దతు తెలుపుతూ, భారత్ తీసుకునే ఏ చర్యల కైనా తమ సంపూర్తి మద్దతు ఉంటుందని పటాన్చెరు ముస్లిం మైనార్టీ నాయకుడు ఖయ్యూం మతిన్ అన్నారు. పట్టణంలోని అన్ని కాలనీలలో ముస్లింలందరూ హిందూ ముస్లిం భాయి భాయ్ అంటూ నినాదాలు ఇస్తూ మత సామరస్యాన్ని తెలిపామని అన్నారు. ఆదివారం రోజున అన్ని బస్తీలలో, అన్ని కాలనీలలో కలియ తిరుగుతూ హిందూ ముస్లిం భాయి భాయి అంటూ హిందువులకు సంఘీభావం తెలిపే క్యాండిల్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఖయ్యూం మతిన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లియాఖత్ అలీ, తదితర ముస్లిం పెద్దలు పాల్గొన్నారు అని అన్నారు.

## పని గంటల పెంపును వ్యతిరేకిస్తూ మేడేను జయప్రదం చేయండి

మార్కాపురం, ఏప్రిల్ 25,నీలగిరివార్త ప్రతినిధి:



ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జి శ్రీనివాసులు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. మార్కాపురం పట్టణంలోని స్థానిక యుటిఎఫ్ కార్యాలయం నందు సిఐటియు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ తరగతుల్లో ప్రపంచీకరణ కార్మిక వర్గం పై ప్రభావం జి శ్రీనివాసులు, కార్మిక వర్గం పార్టీల వైఖరి అనే అంశంపై సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం రమేష్ బోధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేడేను ఘనంగా నిర్వహించాలని 8 గంటల పని విధానం కోసం జరిగిన పోరాట ఫలితంగా మేడేను సాధించుకున్నామని అన్నారు. పెట్టుబడుదారుల లాభాల కోసం 8 గంటల పనిని తూట్లు పొడుస్తూ 12 గంటలకు పని చేస్తున్నారని అన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కార్పొరేట్లకు లబ్ధి చేకూర్చే విధంగా, కార్మిక చట్టాలను మార్పు చేస్తున్నారని ఆయన అన్నారు. కార్మిక చట్టాల మార్పుతో సంఘం పెట్టుకొని హక్కు, కనీస వేతనం హక్కు, సమ్మె చేసే హక్కు వంటి హక్కులను పూర్తిగా కోల్పోతామని ఆయన అన్నారు. కార్మిక చట్టాల సవరణ కు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, స్కీం వర్కర్స్, పార్ట్ టైం, ఫిక్స్డ్ టరం వంటి పేర్లతో తక్కువ వేతనంతో ఎటువంటి హక్కు లేకుండా కార్మికులను చేత వెట్టి చాకిరి చేస్తున్నారని ఆయన అన్నారు. కార్పొరేట్ల లబ్ధి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను దోపిడీని తీవ్రతరం చేసే విధానాలకు వ్యతిరేకించాలని అందుకు జరుగుతున్న పోరాటాల్లో కార్మిక వర్గం పాల్గొనాలని, మేడేలో పాల్గొని కార్మిక వర్గా ఐక్యత చాటి చెప్పాలని ఆయన అన్నారు. ఈ క్లాసులకు ప్రిన్సిపల్ గా సిఐటియు టౌన్ అధ్యక్షులు కే సుబ్బరాయుడు, సిఐటియు జిల్లా కార్యదర్శి డీకేఎం రఫీ, మండల నాయకులు జమ్ముల నాగరాజు, రామిరెడ్డి, భూలక్ష్మి, కోటమ్మ, చెన్నకేశవులు యూసఫ్ ,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటకుల పై ఉగ్రవాద దాడి అమానుషం...

**జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దాడికి**

**నిరసనగా భారీ ర్యాలీ**

**జనసేన అసెంబ్లీ ఇన్ ఛార్జ్ ఇమ్మడి కాశీనాధ్**

మార్కాపురం , ఏప్రిల్ 25,నీలగిరి వార్త ప్రతినిధి:







జమ్ము కాశ్మీర్ లోని బైసారన్ దగ్గర పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణం నందు భారీ నిరసన ర్యాలీ చేపట్టడం జరిగింది. అనంతరం దాడికి గురైన మృతుల పట్ల మౌనం పాటించి, అదే దాడిలో మరణించిన జనసేన కార్యకర్త సోమిశెట్టి మధుసుధన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు తెలియ జేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇమ్మడి కాశీనాథ్ మాట్లాడుతూ ఉగ్రవాదులు ఎక్కడ ఉన్న వారిని కఠినంగా శిక్షించాలని, శాంతియుత భావంతో అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి జీవిస్తున్న మన భారతదేశంలో ఇలాంటి ఉగ్రవాదుల చర్యలను తీవ్రంగా ఖండిస్తూ, కులాలకు, మతాలకతీ తంగా ప్రతీ ఒక్కరూ మృతి చెందిన మన భారతీయుల కుటుంబాలకు భరోసానివ్వాలని, ఎన్డీఏ ప్రభుత్వం నేతృత్వంలో భారత ప్రభుత్వం ప్రతీకారం తీర్చుకుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాస రావు, జనసేన నాయకులు విజయరావు నరసింహారావు, పఠాన్ షఫీ, తర్లుపాడు మండల అధ్యక్షులు చేతుల శ్రీని వాసులు, ఉమ్మడి రవీంద్ర, కంబం వెంకట రమణ, జిల్లా ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు వీరిశెట్టి శ్రీను ఆవుల వెంకట్, బట్టగిరి మురళీధర్ రెడ్డి, వెలుగు కాశీరావు, గుండెబొమ్ము శ్రీను, సునీల్, మహేష్, రసూల్, జనసేన వీర మహిళలు జనసేన వీర మహిళలు పిన్నెబోయిన లక్ష్మీ రాజ్యం, పూజా లక్ష్మీ, వాసవి ప్రియా, బాలబాయి, నాయకులు పిచ్చయ్య, శివ సింగ్, మణికంఠ ఈర్లపాటి సుబ్బారావు, రఘు, అనిల్ శిరిగిరి అరుణ్ సాయి ఆదిత్య మరియు జనసేన కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు, పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

**ఎమ్మెల్సీలు అంజిరెడ్డి, కొమురయ్య**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



ఉపాధ్యాయులు, పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కొమురయ్య పేర్కొన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సరస్వతి శిశుమందిర్ పాఠశాల ప్రాంగణంలో గురువారం రాత్రి తపస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ 12 ఏళ్ల పోరాటం తర్వాత బీజేపీ కి రెండు ఎమ్మెల్సీలు దక్కాయన్నారు. ఉపాధ్యాయులు, పట్టభద్రుల సమ స్యల పరిష్కారం కోసం ముగ్గురు ఎమ్మెల్సీలు, 8 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని తెలిపారు. తమను గెలిపించినందుకు కృతజ్ఞతలు చెప్పారు. ఎమ్మెల్సీ కొమురయ్య మాట్లాడుతూ.. తమను గెలిపించినందుకు రుణపడి ఉంటామన్నారు. ఉపాధ్యాయ ఎన్రోల్మెంట్ లో ప్రైవేట్ టీచర్ల సంఖ్య ఎక్కువగా ఉందని, ప్రభుత్వ ఉపాధ్యాయుల సంఖ్య తక్కువగా ఉందన్నారు. ఈ సంఖ్య పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఉపాధ్యాయుల సమస్యలతో పాటు విద్యార్థులు, విద్యావ్యవస్థ సమస్యల పరిష్కారం కూడా ముఖ్యమని తెలిపారు. రాబోయే రోజుల్లో స్టేట్ సిలబస్ ఉండదని, సిబిఎస్సి సిలబస్ మాత్రమే ఉంటుందన్నారు. రానున్న రోజుల్లో వన్ ఎడ్యుకేషన్ పాలసీ వచ్చే అవకాశం ఉందని, దానికి సిద్ధంగా ఉండాలని సూచించారు. టీచర్లకు వారి సమస్యల పైన తప్ప విద్యార్థుల సమస్యలను పట్టించుకోరని ప్రభుత్వం దృష్టిలో ఉందని, ఈ విధానం మారాలన్నారు. ఎడ్యుకేషన్ విధానం ఇంప్రూవ్ కావా లన్నారు. సమస్యలన్నీ ఒక్కొక్కటిగా పరిష్కరించుకుం దామని తెలిపారు. అనంతరం ఇద్దరు ఎమ్మెల్సీ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి, తపస్ జిల్లా అధ్యక్షుడు రాఘవరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభలో దళితున్ని ముఖ్యమంత్రిగా ప్రకటించాలి

**. అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు అంబాల ఆనంద్**



ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి

ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అంబేద్కర్ సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులడు అంబాల ఆనంద్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని చేయలేదు అని ఇప్పటికైనా దళితులపై ప్రేమ చిత్తశుద్ధి ఉంటే రజతోత్సవ సభలో దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని హామీ ఇవ్వాలన్నారు సభ వేదికకు ఎల్కతుర్తి ఎక్స్ రోడ్ కు చౌరస్తాలో ఉన్న మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి గౌరవ సూచకంగా పూలమాలవేసి సభ వేదికకు చేరుకోవాలన్నారు అదేవిధంగా దళితుని ఇంట్లో భోజనం చేసి దళితుల పట్ల వారికి ఉన్న ప్రేమను తెలియజేయగలరని ఈ సందర్భంగా అన్నారు.

## ఏఐటీయూసీ మరియు భవన నిర్మాణ కార్మిక సంఘంలో లేబర్ అడ్డా వద్ద మే డే పోస్టర్ అవిష్కరణ





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ఏఐటీయూసీ మరియు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి.రాములు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో లేబర్ అడ్డా వద్ద మే డే పోస్టర్ అవిష్కరించుకోవడం జరిగింది.139 వ మే డే సందర్భంగా కార్మికులకు 8 గంటల పని విధానం 8 గంటల వినోదం 8 గంటల విశ్రాంతి నినాదంతో ఆనాడు చికాగో నగరం హే మార్కెట్లో సమ్మె కార్మికులను మే 1,1886 లో పెట్టుబడి దారుల కాల్పుల్లో మరణించిన వారి రక్తంలో తడిపి ఎగరేసిన జెండా ఎర్ర జెండా అని నేటికి 8 గంటల పని విదానం అమలు కాక పోవడం లేబర్ డిపార్ట్మెంట్ వైఫల్యం అని ప్రతినెలా కార్మికులతో లేబర్ ఆఫీసర్లు నెలలో ఒక రోజు సమావేశాలు ఉండాలని కార్మిక నాయకులు అన్నారు.ఈ సమావేశంలో ఏఐటీయూసీ మరియు భవన నిర్మాణ కార్మిక సంగం జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి.రాములు సిర్ర లక్ష్మన్ రాజన్న తోట.వెంకటేశం సంధ్య రాజవ్వ లక్ష్మి పోసవ్వ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ డివిజన్ అంబేద్కర్ సంఘం భవన నిర్మాణ కమిటీ ఎన్నిక

**డివిజన్ అంబేద్కర్ సంఘం భవన నిర్మాణ కమిటీ కన్వీనర్ గా కుమ్మరి శంకర్**



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం వేములవాడ డివిజన్ అధ్యక్షులు దుమ్మ ఆనంద్ ఆధ్వర్యంలో వేములవాడ డివిజన్ స్థాయి నాయకులు సమావేశాన్ని నిర్వహించుకొని. వేములవాడ డివిజన్ అంబేద్కర్ సంఘం భవన నిర్మాణ కమిటీని ఎన్నుకున్నారు. డివిజన్ అంబేద్కర్ సంఘం భవన నిర్మాణ కమిటీ కన్వీనర్ గా కుమ్మరి శంకర్. కో-కన్వీనర్లుగా గసికంటి ప్రభాకర్ గుడిసె మనోజ్ కుమార్ గుండా థామస్ మూలే కిషోర్ జింక శ్రీధర్ సంటి మహేష్ లను ముఖ్య సలహాదారులుగా బొడ్డు రాములు, ఆవునూరి ప్రభాకర్ లను, కమిటీ సభ్యులుగా జింక శ్రీనివాస్ గుర్రం తిరుపతి సామల్ల ప్రతాప్ పెంట బాబు పెంట దుర్గాప్రసాద్ సంటి అంజిబాబు గురగళ్ళ భానయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కన్వీనర్ కుమ్మరి శంకర్ మాట్లాడుతూ వేములవాడ డివిజన్ కేంద్రంలో అంబేద్కర్ భవన నిర్మాణానికి వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ శ్రీనివాస్ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా 1 కోటి రూపాయలతో అంబేద్కర్ భవన నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినందుకు వేములవాడ డివిజన్ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. వేములవాడ డివిజన్ కేంద్ర బిందువైన వేములవాడ పట్టణంలో అంబేద్కర్ భవన నిర్మాణం కొరకు ఈ కమిటీ పనిచేస్తూ మహనీయుల ఆశయ సాధనకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఇట్టి సమావేశంలో వేములవాడ డివిజన్ స్థాయి అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## నిశ్చితార్థ వేడుకకు హాజరైన మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

ఎల్లారెడ్డి పట్టనానికి చెందిన మాజీ కౌయాప్షన్ మెంబర్ ఎడ్ల కిషన్ కుమార్తె నిశ్చితార్థం స్నేహ బ్యాంక్వెట్ హాల్ లో ఘనంగా జరిపారు అందులో ఆహ్వానం మేరకు మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుమల సత్యనారాయణ హాజరయ్యి నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సామెల్, మాజీ కొప్షన్ మెంబర్ లింగం,మాజీ కోప్షన్న మెంబర్ ముజీబ్, మాజీ ఎంపిటిసి సంతోష్, మాజీ వార్డ్ మెంబర్ యూసీఫ్, మాజీ వార్డ్ మెంబర్ గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## 100 సభలు పెట్టిన 10 ఏండ్లు మాదే అధికారం

**. దళితులను అన్ని విధాలుగా మోసం చేసిన బిఆర్ఎస్ చరిత్రలో నిలిచిపోతుంది**

**. దళిత ముఖ్యమంత్రి హామీ నేరెళ్ల ఘటన ఇంకా దళితులు మరిచిపోలే**

**. బిఆర్ఎస్ ను ఇక నమ్మే పరిస్థితిలో లేదు ప్రజానీకం**

**. అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలును చూసి జీర్ణించుకోలేక కాంగ్రెస్ పార్టీపై విమర్శలు**

**. పదేండ్ల కల్వకుంట్ల పాలనలో జరిగింది అభివృద్ధి కాదు విధ్వంసమే**

**. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ (బక్కి)**

ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తెలంగాణకు తొలి ముఖ్యమంత్రి దళితుడే అని మోసం చేసిన హామీ దళితులపై సిరిసిల్ల జిల్లాలోని నేరెళ్ల లో జరిగిన ఘటన ఇంకా దళితులు మర్చిపోలేదు అన్నారు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్ (బక్కి) శుక్రవారం రోజున విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నిల్వతో ఉన్న రాష్ట్ర బడ్జెట్ ను తన కుటుంబానికి అక్రమంగా రాష్ట్ర సంపాదన దోసి పెట్టారని అన్నారు కెసిఆర్



దళిత ముఖ్యమంత్రి దళితులకు మూడెకరాలు దళిత బంధు అంటూ తడిగుడ్డ లో కత్తి పెట్టి కోసినట్టుగా దళితుల పట్ల వ్యవహరించారని మండిపడ్డారు రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ పరిపాలనలో దళితులకు అవమానాలు జరిగాయి తప్ప ఎలాంటి న్యాయము జరగలేదని పేర్కొన్నారు కెసిఆర్ ఇంకా 100 భారీ బహిరంగ సభలు పెట్టిన 10 ఏండ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉండబోతుందని ఇందులో న్యాయ నిర్ణేతలు ప్రజలేనని ప్రజా పాలన ప్రభుత్వం ప్రజలకు ఏం చేస్తుందో ప్రజలకె తెలుసు అని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం పై బురద చల్లడం కోసం మైకులు పెట్టి మొత్తుకున్న కూడా బిఆర్ఎస్ పార్టీని ప్రజలు ఇక నమ్మే పరిస్థితులు లేరని ఎద్దేవా చేశారు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ,200 యూనిట్ల ఉచిత విద్యుత్ వ్యవసాయ రంగానికి 24 గంటల కరెంటు, రైతు రుణమాఫీ, ప్రతి క్వింటాకు 500 రూపాయల బోనస్,రైతు భరోసా, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు ప్రతి నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూల్ గురుకుల విద్యార్థులకు 40 శాతం డైట్ అండ్ కస్మోటిక్స్ చార్జీల పెంపు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే బిఆర్ఎస్ మాత్రం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అందించడం ఇష్టం లేక జీర్ణించుకోలేక కాంగ్రెస్ పార్టీపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ ప్రతిపక్ష హోదా ఇచ్చి ప్రజల వైపున కొట్లాడమంటే నెలనెల ఎమ్మెల్యే జీతం తీసుకుంటూ ఫామ్ హౌస్ లో పడుకోవడము ఏంటి అని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వానికి సలహాలు సూచనలు ఇవ్వడానికి అనుభవజ్ఞునిగా కెసిఆర్ అసెంబ్లీకి వస్తే బాగుంటుందని అన్నారు.

## చౌట్లపల్లి బింగరి బాబు కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేత

**యువసేన లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్**



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో: ఏప్రిల్ 25:

హవేలీ ఘనపూర్ మండలం చౌట్లపల్లి గ్రామానికి చెందిన బింగరి బాబు అకస్మాత్తుగా మృతి చెందాడని తెలిసిన విషయాన్ని తెలుసుకొని వారి ఇంటి వద్దకు వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించి 5000 వేల రూపాయలతో తోపాటు 25 కిలోల బియ్యం నిత్యావసర సరుకులను అందజేసిన లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీకు ఎలాంటి ఇబ్బందులు కలిగిన ఎలాంటి సమస్యలు ఉన్నా నేను మీకు అండగా నిలబడి తప్పనిసరిగా మీ కుటుంబాన్ని ఎల్లవేళలా ఆదుకుంటానని వారికి



ధీమా వ్యక్తం చేశారు.చనిపోయిన బింగరి బాబు ఇద్దరు కుమార్తెలను మంచి పాఠశాలల్లో నేను చదివి పిస్తానని వారికి ధైర్యం చెప్పి మీరు ఎలాంటి భయభ్రాంతు లకు బాధపడకూడదని హామీ ఇచ్చారు.డాక్టర్ మోహన్ నాయక్ సారు మాకు,మా గ్రామానికి చేసిన సహాయం సేవలు మరువలేనిదని పలువురు గ్రామ పెద్దలు అభినందించారు.అలాగే ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హవేలీ ఘనపూర్ మాజీ ఎంపీటీసీ నోముల శ్రీకాంత్, చౌట్లపల్లి మాజీ సర్పంచ్ భర్త బింగరి శంకరయ్య,బోయిని దుర్గేష్,రాజశేఖర్,మూగ లక్ష్మయ్య, గుండెబోయిన నర్సింలు,కొత్తపేట సాయిలు, శివ, మిద్దింటి పోచయ్య,నారాయణ,మంద పోచయ్య, సురేష్ నాయక్, శ్రీను నాయక్ ,నాయకులు గణేష్ నాయక్,సురేష్ నాయక్, రమేష్ నాయక్, శ్రీకాంత్ నాయక్,శంకర్ నాయక్, చిన్యా నాయక్, గూడాల పోశెట్టి, సంజీవులు జీవన్ రెడ్డి,సురేష్ నాయక్, లీలా గ్రూప్ చైర్మన్ తోపాటు సభ్యులు పాల్గొనడం జరిగింది.

## ఫుట్ పాత్‌లపై తోపుడు బండ్లు, చిరు వ్యాపారులను వేధించడం మంచిది కాదని మున్సి పల్ కమిషనర్‌కు వినతి పత్రం

**మెదక్ పట్టణ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్**



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:ఏప్రిల్ 25:

మెదక్ పట్టణంలోని పుట్‌పాత్‌ల పైనుంచి తోపుడు బండ్లు,చిరు వ్యాపారులను తీసేయాలని మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు వేధించడం పట్ల మెదక్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి శుక్రవారం వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా బిఆర్ ఎస్ పార్టీ పట్టణ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు,మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్,లు మాట్లాడుతూ వేసవి కాలం సందర్భంగా చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తుంటారని అటువంటి చిరు వ్యాపారులపై రెండు



రోజుల నుండి మున్సిపల్ అధికారులు వేధిస్తూ ఆ యొక్క చిరు వ్యాపారుల గంపలు,తోపుడు బండ్లు తీసేయాలని ఆదేశించారని ఇది ఎంతవరకు సబబు అని కమిషనర్ ను ప్రశ్నించారు.ఈ యొక్క నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని వేసవికాలం పోయేవరకు వారిని వేధింపులను గురి చేయొద్దని చిరు వ్యాపారులు చాలా పేద మధ్యతరగతి కుటుంబాలని వారు జీవనం సాగిస్తుంటారని అటువంటి వారిని వేధిస్తే బాగుండదని వారు తెలిపారు మా యొక్క వినతిని మున్సిపల్ కమిషనర్ సానుకూలంగా స్పందించడం జరిగిందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు,జయరాజ్,ఆర్కే శ్రీనివాస్, కృష్ణారెడ్డి,ప్రభు రెడ్డి, నాయకులు లింగారెడ్డి, మహ్మద్ జుబెర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## అమృతమ్మ మృతికి సంతాపం తెలిపిన ఉప్పల దంపతులు



నీలగిరి వార్త:-

ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ న్యూ ఢిల్లీ అడ్వైజరీ బోర్డ్ సెంట్రల్ కమిటీ చైర్మన్ గంజి రాజమౌళి గుప్త ధర్మపత్ని శ్రీమతి అమృతమ్మ మరణించడంతో నివాసానికి వెళ్లి ఆమె పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన .కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసిన టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మెన్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త .మరియు ఐ వివిఎఫ్ ప్రధమ మహిళఉప్పల స్వప్న .

## ఉగ్రదాడికి వ్యతిరేకంగా కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించిన నిజాంబాద్ పట్టణ వైశ్య సంఘం సభ్యులు



నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి సుందర్:-

జమ్ము కాశ్మీర్లోని దాడిని నిరసిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించిన నిజాంబాద్ పట్టణ ఆర్య వైశ్య సంఘం సభ్యులు. ఈ కార్యక్రమంలో సీని యర్ వైశ్య సంఘం నాయకులు మోటూరి మురళి, సంపత్, కొండ వీరశంకర్ మొదలైన వాళ్ళు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ 25వ రజతోత్సవ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ఈనెల 27 అదివారం రోజున వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరిగే బిఆర్ఎస్ 25వ రజతోత్సవ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ కామారెడ్డి జిల్లా కేంద్రం లోని గంప గోవర్ధన్ అన్న ఆఫీస్ లో శుక్రవారం సాయంత్రం మాజీ మంత్రి బాల్కొండ శాసనసభ్యులు వేముల ప్రశాంత్ రెడ్డి , మాజీ ప్రభుత్వ విప్ కామారెడ్డి మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్, జుక్కల్, ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు హన్మంత్ షిండే, జాజల సురేందర్ బిఆర్ఎస్ పార్టీ కామారెడ్డి జిల్లా అద్యక్షులు యం.కె.ముజీబోద్దీన్ లు పత్రిక ప్రతినిధులతో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి ఇట్టి భారీ బహిరంగ సభకు జిల్లా నలుమూలల నుండి ప్రతి ఒక్కరూ పెద్ద సంఖ్యలో పాల్గొని రజతోత్సవ సభను విజయవంతం చేయాలని నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు పిలుపునిచ్చారు.

## నీ కుటుంబానికి ఆస్తులు రాష్టానికి మాత్రం అప్పులు (బి ఆర్ ఎస్ 10 సంవత్సరాల పాలనలో)

**.తెలంగాణ కోసం కొట్లాడిన ఉద్యమ నాయకులు ఎవరు ఉత్సవాల సభలలో కనబడరు**

**. కెసిఆర్ ది కుటుంబ పాలన తప్ప తెలంగాణలో మరొకరి పాలన ఉండకూడదు**

**. 10 సంవత్సరాల కెసిఆర్ పాలన స్వార్థ ప్రయోజనాల కోసమే**

**. ఒక్కడే కొట్లాడితే వచ్చింది కాదు తెలంగాణ**

**.ప్రత్యేక రాష్ట్ర సాధనలో ముఖ్యపాత్ర పోషించింది ఉద్యమ కారులు విద్యార్థులు సకలజనులు**

**. ఎల్కతుర్తి బిజెపి మండల అధ్యక్షుడుమంతుర్తి శ్రీకాంత్ యాదవ్**

ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలో 27వ తారీఖున జరగబోవు బిఆర్ఎస్ 25సంవత్సరాల రజతోత్సవ సభ దాదాపు 200 కోట్ల ఖర్చుతో అంగరంగ వైభవంగా 1500 ఎకరాలలో



జరుగుతున్నటువంటి సభను ఉద్దేశించి ఎల్కతుర్తి బిజెపి మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ మీరు మీ బిఆర్ఎస్ పార్టీ24 వసంతాలు పూర్తిచేసుకుని 25వ వసంతంలో అడుగుపెడుతున్న సందర్భంలో మీరు సభ ఏర్పాటు చేసుకొని సంబరాలు జరుపుకునేందుకు మాకు ఎలాంటి అభ్యంతరం లేదని కానీ మీరు చేసుకునే సంబరాలలో తెలంగాణ కోసం కొట్లాడిన ఉద్యమకారులు విద్యార్థులు సకలజనులు ఉంటారా అంటే ఎవరు ఉండరు మరి ఎవరు ఉంటారు అంటే మీ కుటుంబ సభ్యులు నీ తొత్తులు నీకు దాసిగా పనిచేసే వారు తప్ప తెలంగాణ సాధనకై కొట్లాడి ప్రాణాలు పోగొట్టుకున్న వారి కుటుంబాల తో సంబరాలు జరుపుకోలేవు అది నీ యొక్క నిజమైన నిస్వార్ధ ప్రయోజన బుద్ధి మాట ఇచ్చినా అంటే తల నరుక్కుంటా మాట మాత్రం తప్పను అంటివి మరి ఇప్పటికి లెక్కలేనన్నిసార్లు మాట తప్పినవ్ ఇగ ఆ తల నరుక్కునుడు నీకే వదిలేస్తున్నాం తెలంగాణ వచ్చిన తర్వాత మొట్టమొదటిగా దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని మాట ఇచ్చి నువ్వే గద్దెనెక్కవు ఉప ముఖ్యమంత్రిగా డాక్టర్ రాజయ్యకు పదవి ఇచ్చినట్టే ఇచ్చి అతనిపై అవినీతి ఆరోపణ చేసి మళ్లీ లాగేసుకున్నావ్ దళితులకు మూడెకరాల భూమి ఇవ్వలేదు దళిత బందు పేరుతో మంచిగా కుటుంబ సభ్యులతో ఎవరి పని వారు చేసుకుని సంతోషంగా జీవితం సాగిస్తున్న దళిత కుటుంబాలలో దళిత బంధు అనే చిచ్చుపెట్టి వారిని ఏ పని చేసుకోనీయకుండా ఆఫీసుల చుట్టూ తిప్పుకొని వారికి దళిత బంధు ఇవ్వకపోతివి నువ్వు నీ తర్వాత నీ కొడుకు ఆ తర్వాత నీ కుటుంబ సభ్యులకే అధికారం ఉండాలి తప్ప ఇంకెవరు అధికారాన్ని ఆశించకూడదు దానికి నిదర్శనం ఈటెల రాజేందర్ నువ్వు పరిపాలించిన పది సంవత్సరాలలో తెలంగాణ అభివృద్ధి ఏమీ లేదు అభివృద్ధి అంతా నీ యొక్క కుటుంబ ఆస్తులే తప్ప తెలంగాణకు మొత్తం అప్పులే నువ్వు ఒక్కడివి కొట్లాడితే తెలంగాణ రాలేదు తెలంగాణ కోసం పోరాడింది ఉద్యమకారులు విద్యార్థులు సకలజనులు వారిలో నీది ఒక పాత్ర అని గుర్తుంచుకో రజతోత్సవ సభ పేరు చెప్పి అమాయకమైన వ్యాపారులకు ఫోన్లు చేసి నీ యొక్క రౌడీ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి డబ్బులు డిమాండ్ చేయడం ఇవ్వకపోతే చంపుతానని బెదిరించడం పై భారతీయ జనతా పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని నువ్వు సభ పెట్టుకుని సంబరాలు చేసుకుంటే చేసుకో కానీ అమాయక వ్యాపారులు ప్రజలను బెదిరిస్తే నీయొక్క బిఆర్ఎస్ రౌడీ ఎమ్మెల్యేల అంతు చూస్తామని హెచ్చరించారు.

# మనసురాబాద్‌లో ఘనంగా శ్రీ ఆర్యస్ డెంటల్ స్టూడియో ప్రారంభోత్సవం






**ఎల్బీనగర్ నీలగిరి వార్త (ఏప్రిల్ 25)**

మనసురాబాద్ డివిజన్ పరిధి బాలాజీ నగర్ రోడ్, అనిత నగర్ సంగం బెకర్స్ పక్కన ఫుడ్ ట్రైన్ రెస్టారెంట్ పైన నిర్వాహకులు ఎండీఎస్ గోల్డ్ మెడలిస్ట్ డాక్టర్ శ్రావణ్ కుమార్, ఎండీఎస్ గోల్డ్ మెడలిస్ట్ సమత నేతృత్వంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ ఆర్యస్ డెంటల్ స్టూడియో ను ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నరసింహ రెడ్డి శుక్రవారం నాడు ఘనంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు డాక్టర్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ తమ ఆహ్వానాన్ని మన్నించి ఇక్కడికి విచ్చేసిన ముఖ్య అతిథులకు ధన్యవాదాలు తెలిపారు. మా వద్ద అధునాతన పరికరాలతో అపార అనుభవం గల సిబ్బందితో అందుబాటు ఫీజుతో మెరుగైన దంత వైద్య సేవలు చేస్తామని అన్నారు. ప్రారంభోత్సవ ఆఫర్ గా ఒక నెల ప్రతి చికిత్సపై 20% డిస్కౌంట్ ఉంటుందని అన్నారు. కావున పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. మరిన్ని వివరాల కొరకు గూగుల్లో ఆర్యస్ డెంటల్ స్టూడియో అని టైప్ చేస్తే తెలుస్తాయని, ఫోన్ ద్వారా అయితే 7842133613 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా కోరారు.

# పదవ తరగతి ఫలితాల వేళ మానసిక స్థిరత్వంతో ముందుకు సాగాలి: రమేశ్ చైతన్య సూచనలు



**రాజంపేట, ఏప్రిల్ 25 (నీలగిరి వార్త)**

తెలంగాణ రాష్ట్రంలో పదవ తరగతి ఫలితాలు త్వరలో విడుదల కానున్న నేపథ్యంలో విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ఒత్తిడికి లోనుకాకుండా సానుకూల దృక్పథంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని జూనియర్ లెక్చరర్, ప్రేరణాత్మక వ్యాఖ్యాత రమేశ్ చైతన్య అన్నారు. ఫలితాల నేపథ్యంలో మానసిక స్థిరత్వం కోసం ఆయన ఇచ్చిన ముఖ్యమైన సూచనలు ఈవిధంగా ఉన్నాయి: తల్లిదండ్రులకు సూచనలు: 1. బలంగా తోడుండండి: ఫలితాలేమిటైనా పిల్లల వెనుక నిలవండి. పరీక్షలు జీవితంలో ఒక భాగం మాత్రమే నని వారికి అర్థమయ్యేలా చెప్పండి. 2. స్నేహితుల్లా మెలగండి: పదిహేనేళ్ళకు పైబడి ఉన్న పిల్లలతో స్నేహపూర్వకంగా ఉండడం వల్ల వారు తమ సమస్యలు, ఆందోళనలు మీతో పంచుకుంటారు. 3. వారి ప్రవర్తనను గమనించండి: కౌమార దశలో పిల్లల్లో భావోద్వేగ మార్పులు రావడం సహజం. వారి ప్రవర్తనను గమనిస్తూ, అవసరమైన సూచనలు ఇవ్వండి. విద్యార్థులకు సూచనలు: 1. ఫలితాలను ధైర్యంగా స్వీకరించండి: పరీక్షల్లో పొందిన ఫలితాలు మీ సత్తాను పూర్తిగా చెప్పలేవు. ఫలితం అనుకున్నట్లు రాకపోయినా మళ్లీ మే నెలలో పరీక్ష రాసే అవకాశం ఉంది. చదువు ఆగదు. 2. మానసిక ఒత్తిడిని దూరం చేయండి: ఫలితాలపై ఆందోళన పెరిగితే పాటలు వినండి, కుటుంబ సభ్యులు లేదా స్నేహితులతో మాట్లాడండి. సానుకూలంగా ఆలోచించండి. 3. ఓటమిని అంగీకరించండి %-% గెలుపు వైపుగా మారండి: ఓటమి ఎంతటి గొప్ప పాఠం నేర్పుతుందో గెలుపు అంతటి ఆనందాన్ని ఇస్తుంది. క్షణికావేశంలో తీసుకునే తప్పుడు నిర్ణయాలను నివారించండి. ముఖ్యంగా గుర్తుంచుకోవలసిన విషయాలు: జీవితం ఒక పరీక్ష: పరీక్షలో విఫలమైతే మళ్లీ రాయవచ్చు. కానీ జీవితంలో చేసే కొన్ని తప్పులు సరిదిద్దుకునే అవకాశం ఉండకపోవచ్చు. సహాయం తీసుకోండి: ఒత్తిడి అధికంగా ఉంటే, 14416 నంబరుకు ఫోన్ చేయండి లేదా రమేశ్ చైతన్యను 9347777747 నంబరులో సంప్రదించండి. విద్యార్హతలు: ఎం.బి.ఎ, ఎం.ఏ, హెచ్.పి.టి. పరీక్షలు జీవితాన్ని నిర్ణయించవు. ప్రతి ఒక్కరికీ రెండవ అవకాశం ఉంటుంది. ధైర్యంగా ముందుకు సాగితే విజయం తప్పదు అని రమేశ్ చైతన్య ఆకాంక్షించారు.

# ప్రహరీ గోడ నిర్మించడం ఆపకపోతే పురుగుల మందు త్రాగి ఆత్మహత్య

**చిదుగు హేమలత ఆవేదన**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ప్రహరీ గోడ నిర్మించుడు ఆపకపోతే పురుగుల మందు త్రాగి ఆత్మహత్య చేసుకుంటానని చిదుగు హేమలత ఆవేదన. కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 2 వ వార్డు రామేశ్వర పల్లి గ్రామ శివారులో సర్వే 85 లో నిర్మల సొసైటీ ఆఫ్ ఫ్రాన్సిస్కాన్ క్లారిస్ట్ సిస్టర్స్ జీవధాన్ కాన్వెంట్ వారు మా భూమిలో ఒక ఎకరం 28 గుంటల భూమిని కబ్జా చేస్తున్నారని చిదుగు హేమలత పురుగుల మందు త్రాగి ఆత్మహత్య చేసుకుంటానని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా చిదుగు హేమలత మీడియాతో మాట్లాడుతూ సర్వేనెంబర్ 85 లో నిర్మల సొసైటీ ఫ్రాన్స్ సిస్టర్స్ జీవధాన్ కాన్వెంట్ వారు మా భూమిలో ఒక ఎకరం 28 గంటల భూమిని కబ్జా చేసి ప్రహరీ గోడ నిర్మిస్తున్నారని, వారు ప్రహరీ గోడ నిర్మించినప్పుడల్లా మేము అడ్డుకోవడం జరుగుతుందని, గత 35 రోజులుగా ప్రహరి గోడ నిర్మిస్తుంటే అడ్డుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే ఆరు సార్లు అడ్డుకోవడం జరిగిందని, మున్సిపల్ నుండి రెండుసార్లు జీవదన్ కాన్వెంట్ వారికి నోటీసులు పంపడం జరిగిందని, అయినా కూడా వారు ప్రహరీ గోడ నిర్మిస్తున్నారని, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మాభూమిలో నిర్మల సొసైటీ జీవదాన్ వారు నిర్మిస్తున్నటువంటి ప్రహరీ గోడ వెంటనే నిలిపివేయాలని లేకపోతే ఇక్కడే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటానని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు మున్సిపల్ కమిషనర్, ఆర్డిఓ, జిల్లా ఎస్పీ , జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని నాకు న్యాయం చేయాలని కోరుకుంటున్నాను అన్నారు. ఒకవేళ పని ఆపకపోతే తాను ఆత్మహత్య చేసుకోవడానికి కూడా సిద్ధంగా ఉన్నానని అన్నారు.

# భారాస అధినేత కేసీఆర్ సైకత శిల్పంను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ కవిత

**ఛలో వరంగల్ సభ విజయవంతం కోసం పూరీ తీరాన సైకత శిల్పం**

**25 ఏళ్ల సంబరంకు ప్రతి ఒక్కరూ తరలి రావాలని రవీందర్ యాదవ్ ఏర్పాటు**

**సైకత శిల్పం వీడియోను తన నివాసంలో విడుదల చేసిన ఎమ్మెల్సీ కవిత**

**కేసీఆర్ చిత్రం బాగుందని రవీందర్ యాదవ్ కు కితాబు**

**శేరిలింగంపల్లి నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలని ఎమ్మెల్సీ కవిత సూచన**

**సైకత శిల్పంకు సంబంధించి వివరాలు ఆరా రవీందర్ యాదవ్ కృషిని కొనియాడిన ఎమ్మెల్సీ కవిత**




**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిధి**

భారాస నిర్వహిస్తున్న రజతోత్సవ సభకు సంబంధించి పూరీ తీరాన ఏర్పాటు చేసిన సైకత శిల్పాన్ని ఎమ్మెల్సీ కవిత ఆవిష్కరించారు. ఒడిశా రాష్ట్రం పూరీ తీరాన ఛలో వరంగల్ సభ పేరిట శేరిలింగంపల్లికి చెందిన రవీందర్ యాదవ్ సైకత శిల్పాన్ని ఏర్పాటు చేయించారు. అధినేత కేసీఆర్ చిత్రపటంతో పాటుగా ఛలో వరంగల్, 25 ఏళ్ల ప్రస్థానంకు సంబంధించిన వివరాలను అందులో పేర్కొన్నారు. తెలంగాణలోని ప్రతి ఒక్కరు సభకు తరలి రావాలని కోరుతూ ఏర్పాటు చేసిన సైకత శిల్పంకు సంబంధించిన వీడియోను రవీందర్ యాదవ్ ఎమ్మెల్సీ కవితను కలిసి వివరించారు. సైకత శిల్పం వీడియోను చూసి చాలా బాగుందని కితాబు ఇచ్చారు. అందుకు సంబంధించిన వీడియోను ఎమ్మెల్సీ కవిత రవీందర్ యాదవ్ తో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా పూరీకి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే శేరిలింగంపల్లి నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావాలని, వారికి అన్ని దగ్గరుండి చూసుకోవాలని రవీందర్ యాదవ్ కు ఎమ్మెల్సీ కవిత సూచించారు. ఉద్యమ స్ఫూర్తిని చాటేలా శేరిలింగంపల్లి గులాబీ సైన్యం కదిలి రావాలని స్పష్టం చేశారు. భారీ సంఖ్యలో సభకు తరలి వస్తామని రవీందర్ యాదవ్ ఈ సందర్భంగా కవితకు తెలిపారు. ఇంటికి ఒక్కరూ తమ నియోజకవర్గం నుంచి తరలి రానున్నట్లుగా స్పష్టం చేశారు.

# ప్రజా ఉద్యమాలలో నేలకొరిగిన అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా వ్యతిరేక పాలనకు బుద్ధి చెప్పాలి

**యం సి పి ఐ (యు)డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్**




**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిధి**

మియాపూర్ డివిజన్ లో నడిగడ్డ తాండ లో యం సి పి ఐ (యు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఏప్రిల్ 24నుండి 30 వరకు అమరవీరుల -అమర జీవుల సంస్మరణ వారోత్సవాలను జరపాలనే నిర్ణయంలో భాగంగానే ఈరోజు నడిగడ్డ తండాలో పార్టీ మియాపూర్ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు దేవనూరి నరసింహ అధ్యక్షతన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా యంసి పి ఐ (యు )మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరత్ నాయక్ మాట్లాడుతూ , తాడిత పీడిత ప్రజల కోసం ,మనిషిని మనిషి దోపిడి చేసే వ్యవస్థ మార్పు కోసం , దొరల దోపిడి దారులకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో అమరులైన వీరులను స్మరిస్తూ ఇండ్లు లేని పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు కావాలని ఉప్పెనల ఉధృతమైన ప్రజా పోరాటాలను చూసిన నాటి పాలకవర్గ పార్టీ అయినా కాంగ్రెస్ అండదండలతో భూస్వాములు , ప్రజా కంతకులు , పీడిత ప్రజా ఉద్యమాలపై కక్ష కట్టి సాగించిన మారణ హెూమంలో ఆణిముత్యం లాంటి విప్లవ ముద్దు బిడ్డలు నేలకొరిగారని గుర్తు చేశారు .కష్టజీవుల రాజస్థాపన కోసం రాజీలేని పోరాటాలు నిర్మించి , ఈ దోపిడి రాజ్యం సృష్టించిన అనేక నిర్బంధాలను , దాడులను , పోలీస్ చిత్రహింసలను ఎదుర్కొని సుదీర్ఘ పోరాటాలలో ప్రయాణిస్తూ అనారోగ్యాలతో మరణించిన కామ్రేడ్స్ అందరిని స్మరిస్తూ వారు చూపిన బాటలో వాటి నిర్మాణాన్ని బలోపేతం చేయడానికి అమరవీరుల త్యాగాలు ముందు తీసుకెళ్లడానికి ఎర్ర జెండాను అంకితమై పనిచేసిన అమరవీరుల ఆశయాల చాలా గొప్పవి పేద ప్రజలకు వైద్యం విద్య ఉచితంగా అందించే వరకు ఈ పాలకవర్గ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలను సమీకరించి ఉద్యమాలు నిర్మించి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్, కార్యవర్గ సభ్యులు కర్ర దానయ్య, కమిటీ సభ్యులు దేవనూరి లక్ష్మి, డివిజన్ నాయకులు ఎస్ కే గౌసియా బేగం, స్థానిక పార్టీ సభ్యులు, ఖైరునిషా బేగం, జేబునిస బేగం, ముఖేశ్వరి మనీషా, సంధ్య పాల్గొన్నారు .

# గ్రామాల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులు ఆదేశించారు.**




**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

వేసవిని దృష్టిలో ఉంచుకొని జిల్లాలో నీటి సమస్య తలెత్తకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక కార్యాచరణతో ప్రణాళికబద్ధంగా సమస్యలను అధిగమించాలన్నారు. నీటి సరఫరాకు సంబంధించి పైపుల మరమ్మత్తుల పనులు, బోర్ల నుండి నీటిని సరఫరా చేసేందుకు వీలుగా బోరు మోటార్ల కొనుగోలు తదితర పనులు చేపట్టాలని కలెక్టర్ అధికార సూచించారు. బోర్ల వద్ద ఇంకుడు గుంతల నిర్మాణాలకు కూడా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

జిల్లాలో నీటి సరఫరా విషయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా అవసరమైన స్థానిక వనరులను కూడా ఉపయోగించుకోవాలని, దీనికి సంబంధించి కావలసిన నిధులను మంజూరు చేస్తానని కలెక్టర్ తెలిపారు. బోర్ల ద్వారా నీటి నిల్వ నిమిత్తం నిరుపయోగంగా ఉన్న పాత ఓహెచ్ఎస్ఆర్ లను కూడా సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, సిపిఓ వెంకటేశ్వర్లు, మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రవి, చల్మా రెడ్డి, డిఇ లు పాల్గొన్నారు.

# మహిళల రక్షణ కొరకే షీ టీం .. ఎస్పీ రాజేష్ చంద్ర



**మహిళలు, యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా షీ టీంలను సంప్రదించండి.**

**కామారెడ్డి జిల్లా షీ టీం మహిళల రక్షణలో ముందుంటోంది**

**మహిళల రక్షణ కొరకే షీ టీం**

**జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర,**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

మహిళలు, యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా షీ టీంలను సంప్రదించాలని, మహిళలకు రక్షణలో కామారెడ్డి షీ టీం ముందుంటుందనీ జిల్లా ఎస్పీఎం రాజేష్ చంద్ర అన్నారు. కామారెడ్డి జిల్లాలోని విద్యార్థినులు, మహిళా భద్రత కోసం నిరంతరం కృషి చేస్తున్న షీ టీం సభ్యులు సౌజన్య, ప్రవీణలను జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర స్వయంగా అభినందించారు. పాఠశాలలు, కాలేజీల్లో "గుడ్ టచ్ %-% బ్యాడ్ టచ్" లాంటి కీలక అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, విద్యార్థులకు సరైన మార్గదర్శనం అందించినందుకు ఈ ఇద్దరు మహిళా కానిస్టేబుళ్లకు క్యాష్ రివార్డు ప్రదానం చేశారు. షీ టీం నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు కొత్త చట్టాలపై సమాచారం ఇవ్వడమే కాక, వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని, అవసరమైన కౌన్సిలింగ్ అందిస్తున్నారు. వారి వివరాలు గోప్యంగా ఉంచుతూ, నిబంధనల ప్రకారం సున్నితంగా పరిష్కారాలు కనుగొంటున్నారు. జిల్లా ప్రజలకు షీ టీం అందుబాటులో ఉండే నంబర్: 8712686094

"మీ రక్షణ మా బాధ్యత" అన్న నినాదంతో, కామారెడ్డి షీ టీం విద్యార్థినులు, మహిళా భద్రత కోసం నిరంతరం పనిచేస్తుందని అన్నారు. విద్యార్థినులు, మహిళలు ఏవైనా ఇబ్బందులు ఎదుర్కొన్నప్పుడు భయపడకుండా ధైర్యంగా ముందుకు రావాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఫిర్యాదు చేసిన వారిని రక్షించడమే కాక, నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పి భరోసా తెలిపారు.

# జమ్ము కశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవాదుల దాడి బాధాకరం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

**మృతి చెందిన వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ నివాళులు..**

**ఉగ్ర దాడిని ముక్త కంఠంతో ఖండిస్తున్నాం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**




వేములవాడ పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జమ్ము కశ్మీర్ లోని పహల్గామ్‌లో ఉగ్రవాదుల దాడి బాధాకరం అని,ఉగ్ర దాడిని ముక్త కంఠంతో ఖండిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు వేములవాడ పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జమ్మూ కాశ్మీర్లో జరిగిన ఉగ్ర దాడిని నిరసిస్తూ దాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ అం బేద్కర్ చౌరస్తా నుండి మహంకాళి చౌరస్తా వరకు నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు వారు మాట్లాడుతూ కాశ్మీర్ లోని ఉగ్రదాడిలో మరణించిన వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతున్నాను ఉగ్రవా దాన్ని ప్రోత్సహించే ఏ దేశం కూడా మనగడ సాధించ లేద న్నారు. ఈ ఘటనను హేయమైన చర్యగా అభివర్ణించిన ఇటు వంటి కిరాతక చర్యలు భారత ప్రజల సమైక్య తను ధైర్యాన్ని ఎన్నటికీ దెబ్బతీయలేవు అని స్పష్టం చేశారు. ఇటు వంటి సం ఘటనలు పునరావృతం కాకుండా జాతి మొత్తం ఏకం కావలసిన సమ యం ఆసన్నమైందని తెలిపారు. ఈ దాడి చేసిన ఉగ్రవాదులను గుర్తించివారినివారిసంస్థనుమట్టుబెట్టాలని పేర్కొన్నారు.

# నల్ల బ్యాడ్జీలతో నిరసన



**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

దేశ ప్రజలమంతా ఒక్కటవుదాం.. ఉగ్రవాదాన్ని తరిమికొడదాం ఏప్రిల్ 22న కాశ్మీర్‌లోని పహల్గామ్ ప్రాంతంలో టూరిస్టులపై ఉగ్రవాదులు విచక్షణారహితంగా జరిపిన కాల్పుల్లో 28 మంది అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విషాదాన్ని కలిగించింది. ఈ అమానుష దాడి దేశవ్యాప్తంగా తీవ్ర కలకలాన్ని రేపింది. ఈ దారుణ ఘటనను నిరసిస్తూ వేములవాడ పట్టణంలోని అన్ని మసీదుల్లో ముస్లింలు నల్ల బ్యాడ్జీలు ధరించి "ఉగ్రవాదం నశించాలి" అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశ సమగ్రతను భగ్నం చేయాలనే ఉద్దేశంతో ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్న ఉగ్రవాదులను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరాదన్నారు."ఒకవైపు మన సైనిక బలగాలు దేశ రక్షణ కోసం నిత్యం అపార త్యాగాలు చేస్తుంటే, అశాంతి కలిగించడమే లక్ష్యంగా ఉగ్రవాదులు అమాయకులపై దాడులకు పాల్పడుతున్నారు అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దేశ ప్రజలంతా కుల మతాల కతీతంగా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఒక్కటై జాతీయ ఐక్యతను ప్రతిబింబించాలన్నారు. ఉగ్రవాదాన్ని రూపుమాపడానికి మరింత కఠినమైన చట్టాలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని కోరారు. అమాయకుల ప్రాణాలను బలిగొన్న అరాచకులపై కేంద్రం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు అక్రమ్ పాషా ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

# ఉగ్రదాడిలో మరణించిన వారికి సంతాపం



**నీలగిరి వార్త కోదాడ సూర్యాపేట జిల్లా.....**

కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండలం బేతవోలు గ్రామంలో ఉన్న ముస్లిం సహెూదరులు శుక్రవారం మసీద్ లో ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లిం సోదరులు అందరూ కలిసి కాశ్మీర్ ప్రాంతంలో ఉన్న పహల్గాం లో టూరిస్టులు పై ఉగ్రవాదులు దాడి లో చనిపోయిన మన భారతీయులు అందరికీ సంతాపం తెలియజేస్తూ, ఇటువంటి ఉగ్రవాదులు దాడి ని ఖండిస్తూ, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముస్లిం సహెూదరులు అందరూ ముక్త కంఠంతో ఈ చర్యల పై ఖండిస్తున్నారు.ఈ దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కోరుకుంటున్నాము.ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారికి వారి కుటుంబ సభ్యులకు మరియు ఆర్మీ జవాన్లుకు మా ప్రగాఢ సానుభూతితో సంతాపం తెలియజేస్తూ...జై జవాన్ ,జై హెు భారత్ , అంటూ నినాదాలతో హెూరెత్తించారు...

# పహల్గాం ఘటనకు నిరసనగా మహిళలు నిరసన

**కార్యక్రమంలో భారీ ఎత్తున మహిళలు.**



**నీలగిరి వార్త, హుజూర్ నగర్**

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని మూడో వార్డులో శుక్రవారం మహిళల ఆధ్వర్యంలో పహల్గామ్ దాడిలో అమరులైన 23 మందికి మౌనం పాటించి వార్డ్ లో ర్యాలీ నిర్వహించి క్యాండిల్స్ వెలిగించి నివాళులర్పించారు. పహల్గామ్ దాడిలో అమరులైన 23 మంది భారతీయ పౌరుల ఆత్మకి శాంతి చేకూరాలని,వారి కుటుంబాలకి మనో బలం కల్పించే విధంగా నివాళులు అర్పించి,భారతీయులపై ఉగ్రవాదులు చేసిన ఈ దాడిని ఖండించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున వార్డు మహిళలు పాల్గొన్నారు.

## ఉగ్రవాదాన్ని కూకటి వేళ్ళతో పెకిలించాలి

**పెహల్గామ్ ఉగ్రదాడి మానవత్వానికి మాయని మచ్చ**




దేవరకొండ నీలగిరి వార్త

జమ్మూకాశ్మీర్‌లోని పెహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాదుల దాడి మానవత్వానికి మాయని మచ్చ అని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఉగ్రవాదాన్ని కూకటి వేళ్ళతో పెకిలించాలని జమియత్ ఉలేమా నేత మహ్మద్ ముఫ్తి జావిద్ హుస్సేన్, ఈద్గా కమిటీ అధ్యక్షులు సయ్యద్ అజీమోద్దీన్ లు పిలుపు నిచ్చారు, శుక్రవారం దేవరకొండ పట్టణంలో స్థానిక మక్కా మస్జిద్ చౌరస్తా వద్ద పెహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తూ ముస్లిం లు పెద్ద ఎత్తున మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాశవిక దాడిని తీవ్రంగా ఖండించారు. అమాయక పౌరులను హతమార్చడం దారుణం అన్నారు. దేశం పై దాడి జరిగి ఓ వైపు తల్లడిల్లుతుంటే.. మరో వైపు దీన్ని రాజకీయ ఉనికి కోసం కొందరు వాడుకోవడం ఆందోళన కలిగిస్తుందన్నారు. ఉగ్రవాదానికి మతం ఉండదని ఏవరు ఇలా చేసిన క్షమించరానిదని. ఇస్లాం శాంతికి చిహ్నం అని ఖురాన్ ప్రవచనాల్లో శాంతి.. ప్రేమ దాన ధర్మం మాత్రమే నేర్పబడుతాయని పేర్కొన్నారు. ఉగ్రవాదుల దాడిలో మరణించిన మన ఆత్మీయ కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా సంతాపం ప్రకటించారు. ఇలాంటి ఘాతుకానికి పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ సమయంలో శాంతి, సామారస్యంకు ఎలాంటి విఘాతం కలగకుండా చూడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ ఫరూఖ్ మౌలానా, సయ్యద్ మాజీద్ మౌలానా, మహ్మద్ రహత్ అలీ, మహ్మద్ ఇలియాస్ పటేల్, మహ్మద్ ఖాజా మైనొద్దీన్, మాజీ కౌన్సిలర్లు తౌఫిక్ ఖాద్రి, యండి ఇల్యాస్, మహ్మద్ ఉమేర్, కలిమ్ అన్సారీ, మహ్మద్ షబ్బీర్, సయ్యద్ మొయిన్ పాషా, మహ్మద్ రషీద్, ఫహీమ్ బాబా, ఫయాజ్, అకీఫ్, సాజీద్, సత్తార్, అతీక్, ఇర్ఫాన్,పాల్గొన్నారు.

## ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ

**అమాయకులైన టూరిస్ట్ ల మీద ఉగ్ర దాడి పిరికి పంద చర్య**

**చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రత్యేక దువా ప్రార్థన**

**చేసిన ముస్లింల మత పెద్ద ముఫ్తీ మహమ్మద్ గౌస్ ఉద్దీన్,ముస్లిం సోదరులు**





నీలగిరి వార్త,హుజూర్ నగర్

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో శుక్రవారం కాశ్మీర్ పహెల్ గావ్ లోయలో జరిగిన టూరిస్ట్ ల మీద జరిగిన ఉగ్ర దాడికి నిరసనగా ముస్లిం సోదరులు ఉస్మానియా మసీద్ నుండి ఇందిరా సెంటర్ వరకు ప్లకార్డులు,బ్యానర్లు జాతీయ జెండాలు చేత పూనుకొని నిరసన వ్యక్తం చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నిరసన ర్యాలీ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఇందిరా సెంటర్లో జనాబ్ అబ్దుల్ రహీం మౌలానా మాట్లాడుతూ భాదితుల ఆత్మకు శాంతి కలగాలని శుక్రవారం ప్రార్థన అనంతరం మస్జిద్ వద్ద రెండు నిముషాల పాటు మౌనం పాటించారు.పాకిస్తాన్ ఆర్మీ, ఐఎస్ఐ ప్రేరిత ఉగ్రవాదులు భారతదేశంలో మత సామరస్యాన్ని చెడ గొట్టే విధంగా మతం పేరు అడిగి మారణ హోమం సృష్టించడం వాళ్ళ నరరూప రాక్షసత్వానికి నిదర్శనం అన్నారు.ముఖ్యంగా దేశ సరిహద్దు వద్ద పాక్ ఆక్రమిత కాశ్మీర్ నుండి ఉగ్ర వాదులు కాశ్మీర్ లోకి చొరబడి ఉగ్ర దాడి చేస్తారని ఇంటెలిజెన్స్ వర్గాలు ముందే చెప్పినా కేంద్ర ప్రభుత్వం పెడ చెవిన పెట్టిందని అన్నారు.కేంద్రం ప్రభుత్వం ఈ ఉగ్రదాడి ఘటనకు బాధ్యులైన వారిని కఠినం గా శిక్షించాలని,మరణించిన బాధితులను,క్షేత్ర గాత్రులకు,తక్షణం ఆర్థిక సాయంతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించి వారి కుటుంబాలను ఆదుకోవాలని ముస్లిం సోదరులు ముక్తకంఠంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు ఎండి. అజీజ్ పాషా, ఎండి నిజాముద్దీన్, అబ్దుల్ మజీద్ భాయ్,షేక్ మన్సూర్ అలీ,సయ్యద్ రఫీ,నవాబ్ జాని, లైటింగ్ జానీ, ఎస్డి మున్నా,హాఫీజు రహమతుల్లా, రజవాలి బాబా,లతీఫ్,మజీద్,రహీం భాయ్, లతీఫ్, అశ్రఫ్ అలీ,యూసఫ్, జిలాని,ఇమ్రాన్,ముస్తఫా,మీరా, ఇబ్రహీం, సలావుద్దీన్, మొహీనుద్దిన్, బాబా, సిరాజ్, దస్తగిరి, బషీర్, భాష, సలీం, మోహిన్,రషీద్,ఖాసిం భాయ్,తదితర ముస్లిం సోదరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి




నీలగిరి వార్త కోదాడ సూర్యాపేట జిల్లా...

సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని వాసవి క్లబ్ లు రీజియన్ 8 మరియు 9 వారల ఆధ్వర్యం లో , కాశ్మీర్ లో జరిగిన ఉగ్రదాడి లో మరణించిన వారికి నివాళులు. అనంతరం రంగ థియేటర్ నుండి స్థానిక గాంధీ సెంటర్ వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు సేకు శ్రీనివాస రావు, ఆర్ సి బెలీదె భరత్ కుమార్, పైడిమర్రి సతీష్ , ఐ.పి .సి లు చల్లా విజయ శేఖర్, పబ్బ గీత , లోకేష్, డీ.పీ.సీ ఇమ్మడి సతీష్ బాబు, డి. పి.వో బండారు శ్రీనివాస రావు, గుండా ప్రవీణ్, జల్లా జనార్ధన్ రావు, పత్తి నరేందర్ వెంపటి ప్రసాద్, వంగవీటి నాగరాజు, సైదారావ్, యాదా కిరణ్, చిట్టిప్రోలు శ్రీమన్నారాయణ పలువురు వాసవిక్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేత





నీలగిరి వార్త, హుజూర్ నగర్

తెలంగాణ రాష్ట్ర మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి రిఫరెన్స్ తో గురువారం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన పొనుగుపాటి వెంకటేశ్వర రావుకి 60 వేల రూపాయలు, బత్తిని వెంకట రామ నరసమ్మకి 60 వేల రూపాయలు,బొర్రా శివ కు 25 వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కులను పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇందిరా భవన్లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జునరావు,పార్టీ నాయకులు ఎండి అజీజ్ పాషా,సమ్మెట సుబ్బరాజు, కుక్కడుపు మహేష్ గౌడ్,పాశం రామరాజు,చిన్నం శ్రీనివాస్,ఎడవల్లి వీరబాబు సమక్షంలో బాధితులకు చెక్కులు అందజేశారు.

ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తన్నీరు మల్లిఖార్జున్ మాట్లాడుతూ తెలంగాణ లోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కార్డు కలిగి ఉన్న సామాన్య ప్రజలకు ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పుడు ఎటువంటి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా కార్పొరేట్ హాస్పటల్లో కూడా నాణ్యమైన వైద్య సదుపాయం పొందుటకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పది లక్షల రూపాయల ఆర్థిక సాయం అందజేస్తుందని,అత్యవసర చికిత్సలు అవసరమైన సందర్భంలో ఎల్ వో సి సిస్టంలో కూడా పేదవారికి వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం అందజేస్తూనే,సొంత ఖర్చులతో వైద్య సాయం పొందిన వారికి ఆర్థిక భరోసా కల్పించుటకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం అందజేస్తూ ఎల్లప్పుడూ సామాన్య ప్రజలకు అండగా ఉండేలా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలన కొనసాగుతుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పాలన చేపట్టిన తర్వాత స్థానిక శాసనసభ్యులు,రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో హుజూర్ నగర్ నియోజకవర్గం లో గత ప్రభుత్వం కంటే అత్యధిక సంఖ్యలో నియోజకవర్గ ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సాయం పొందుతున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు, బాదితులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం చక్కని అవకాశం

**సాదా బైనామాల క్రమబద్ధీకరణకు అవకాశం**

**భూభారతి అవగాహన సదస్సులో**

**కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**





మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త:

మునగాల:భూ భారతి చట్టం పట్ల రైతులందరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన భూ భారతి చట్టం పై మునగాల మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ధరణిలో అనుభవదారు కాలం లేదని, భూ భారతిలో అనుభవదారుకు హక్కు కలిగించే అవకాశం ఉందని అన్నారు. భూ భారతి చట్టం రైతుల భూ సమస్యల పరిష్కారానికి చక్కటి అవకాశం ఉన్న దృష్ట్యా రాష్ట్రప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రత్యేకంగా అన్ని మండలాలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేశామని తెలిపారు. జూన్ 2 నుండి ఈ చట్టం పూర్తిగా అమల్లోకి వస్తుందని, అందువల్ల రైతులు వారికున్న భూ సమస్యలపై దరఖాస్తులను ఎమ్మార్వోకుఫిర్యాదు చేసుకోవచ్చున్నారు. ఇందుకుగాను ఏలాంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని, గతంలో గే ట్ల పంచాయతీ జరిగేవని, భూముల అన్యాక్రాంతం కావడంతో రైతులు సర్వే కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ తాము ఏమి చేయలేకపోయే వారిని అన్నారు. రైతుల భూములను సర్వే చేయించి హద్దులు నిర్ణయించి మ్యాప్ తో సహా రిజిస్ట్రేషన్ సమయంలో ఇవ్వడం జరుగుతుందని, దీనిద్వారా ఎవరు భూములను కబ్జా చేసేందుకు అవకాశం ఉండదు అన్నారు. భూముల వివరాలన్నింటిని ఆన్లైన్లో చూసుకోవచ్చని, గతంలో ఏదైనా భూ సమస్యలు వస్తే పరిష్కారం కోసం ఆర్డిఓ, తహసిల్దార్ ల చేతుల్లో ఉండేది కాదని, సివిల్ కోర్టుకు వెళ్ళమని చెప్పే వాళ్ళమని,అప్పిళ్లకు అవకాశం కూడా లేదని, కానీ భూ భారతి చట్టం ద్వారా దాదాపు 90% సమస్యలు తహసిల్దార్ వద్ద పరిష్కారం అవుతాయని,లేదంటే ఆర్డీవోకు, అదనపు కలెక్టర్ కుఅప్పిలు చేసుకోవచ్చని తెలిపారు. .ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రాం బాబు, ఆర్డీవో సూర్యనారాయణ, ఏడిఏ ఎల్లయ్య, మున గాల మండల రెవెన్యూ అధికారి వలిగొండ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, మండల వ్యవసాయ అధికారి బుంగరాజు, కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, పిఎసిఎస్ చైర్మన్లు, కందిబండ సత్యనారాయణ, చందా చంద్రయ్య,తోగరు సీతారాములు, వల్లపురెడ్డి రామిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చి పాపయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్ ,జానకిరెడ్డి, వేనపల్లి వీరబాబు,గన్న నరసింహా రావు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు బచ్చు అశోక్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తొగరు రమేష్, సుంకర అజయ్ కుమార్, బిజెపి మండల అధ్యక్షులు భద్రంరాజు కృష్ణ ప్రసాద్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, ములకలపల్లి రాములు, మరియు మాతంగి బసవయ్య, యుగంధర్ రెడ్డి ,కొండా రామాంజి, గుండు నాగేశ్వరరావు, మెడిసిన్ మెట్ల రామచంద్రయ్య, మండవ శ్రీను( గాలి మిషన్) జిల్లెపల్లి వెంకటేశ్వర్లు, సీతయ్య, అక్కినపల్లి రవి, సామాజిక కార్యకర్త వేమూరి సత్యనారాయణ, గంధం సైదులు మరియు అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అమరుల సంస్మరణ సభను జయప్రదం చేయాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి**

గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి ఏప్రిల్ 25:

ఈనెల 30న గట్టుప్పల మండల కేంద్రంలోని ఎస్విఎల్ ఫంక్షన్ హాల్ లో జరిగే అమరుల సంస్మరణ సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం గట్టుప్పల మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజా సమస్యలపై ఉధృత పోరాటాలు చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పాలకులు మారిన ప్రజా సమస్యలు మాత్రం “ఎక్కడ వేసిన గొంగడి అక్కడే “అన్న చందంగా మారిందని పాలక ప్రభుత్వాలను ఆయన విమర్శించారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా పనిచేస్తుందని ఆయన విమర్శించారు. జిల్లాలో పలు చోట్ల భూ సమస్యలు ఉన్నాయని గత పది సంవత్సరాలుగా ఏ ఒక్కరికి కూడా ఇంటి స్థలాలు ఇవ్వలేదు అని, ఇంటి స్థలాల కోసం ప్రజలు ఆందోళనలు చేస్తున్న ప్రభుత్వ మాత్రం ఇప్పటివరకు పరిష్కరించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దున్నే వాడికి భూమి కావాలని, వెట్టి చాకిరి విముక్తి కోసం ఎర్రజెండాలను ఎత్తుకొని వేలాదిమంది



కమ్యూనిస్టు కార్యకర్తలు తమ ప్రాణాలర్పించారని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న మునుగోడుప్రాంత సిపిఎం నాయకులు కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో ప్రజా ఉద్యమాలలో అగ్ర బాగాన ఉండి అమరులైనారని ఆయన గుర్తు చేశారు. రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన లబ్ధిదారులకు ఇం దిరమ్మ ఇండ్లను ఇవ్వాలని లేనిచో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.సమావేశంలో ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, చాపల మారయ్య, శివ కుమార్, సుధాకర్, శ్రీనివాస్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## నెం.1 నియోజకవర్గంగా మిర్యాలగూడని చేసే బాధ్యత నాది

**: శాసనసభ్యులు బిఎల్ఆర్**

నీలగిరి వార్త/ ఏప్రిల్ 25/ నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్



మిర్యాలగూడ మండల పరిధిలోని మిర్యాలగూడ మండలం, లక్ష్మీపురం గ్రామంలో ఇండ్లు లేని 80 మంది నిరుపేదలకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి , సబ్ కలెక్టర్ లినారాయణ అమిత్ ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తో కలిసి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఇండ్ల పట్టాలను పంపిణీ చేశారు. .. ఈ సందర్భంగా లబ్ధిదారులను ఉద్దేశించి ఎమ్మెల్యే మా ట్లాడుతూ తమ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం ఇచ్చిన వాగ్దానాలన్నింటిని నెరవేరుస్తున్నదని తెలిపారు....

ముఖ్యంగా 6 గ్యారెంటీలను అమలు చేసి ప్రజా ప్రభుత్వ మని నిరూపించుకుంటున్నదని చెప్పారు... ప్రత్యేకించి లక్ష్మీ పురంలో నిరుపేదలకు ఇంటి పట్టాలు ఇచ్చేందుకుగాను 2022లో 437 సర్వే నంబర్లో నాలుగు ఎకరాల 37 కుంటల భూమిని భూమి కొనుగోలు పథకం కింద కొను గోలు చేసినప్పటికీ గత ప్రభుత్వం అప్పటినుండి పెండింగ్ లో పెట్టడం జరిగిందని తెలిపారు...

తాను ఎం ఎల్ ఏ అయిన తర్వాత గుట్టలతో నిండి ఉన్న ఈ స్థలాన్ని చదును చేయించి, లే అవుట్ ఏర్పాటు చేసి పట్టాలివ్వడం జరిగిందన్నారు.ఇందుకు కృషి చేసిన స్థానిక రెవెన్యూ అధికారులు సబ్ కలెక్టర్,తహసిల్దార్ ల పాత్ర మరువలేనిదన్నారు. తమ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా ఎక్కడా లేనివిధంగా 80 మంది నిరుపేదలకు ఇంటి పట్టాలివ్వడం సంతోషంగా ఉందన్నారు....

పట్టాలు ఇచ్చిన ఈ ఇంటి స్థలాలలోనే ఇందిరమ్మ ఇండ్లను సైతం నిర్మించి. ఇస్తామని, ఇందిరమ్మ కాలనీగా ఏర్పాటు చేస్తామనిచెప్పారు.దీనిని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని పట్టాలు పొందిన వారందరికీ ఇండ్లు కట్టిస్తామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, %దీా=% బ్రదర్స్ పాల్గొన్నారు..

## పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి పిరికిచర్య

**పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన**




నీలగిరి వార్త, సూర్యాపేట:-

కాశ్మీరు లోని పర్యాటక ప్రాంతం పహల్గామ్ నందు పర్యాటకులను ఉగ్రవాదులు విచక్షణ రహితంగా కాల్చిచంపడాన్ని నిరసిస్తూ స్థానిక కొత్త బస్టాండ్ వద్ద సూర్యాపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దాడిలో మరణించిన పర్యాటకులకు కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పిసిసి అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు అంజద్ అలి, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ లు మాట్లాడుతూ కాశ్మీర్ లోని పహల్గమ్ నందు ప్రశాంతమైన వాతావరణంలో వుండె పర్యాటక ప్రాంతంలో ఉగ్రవాదులు దాడిచేసి టూరిస్ట్ లను చంపడాన్ని పిరికిచర్యగా అభివర్ణించారు. పాకిస్తాన్ ప్రేరిత ఉగ్రవాదం పట్ల కేంద్ర ప్రభుత్వం అప్రమత్తంగా వుండాలని అన్నారు. పహల్గామ్ లో భద్రతా లోపంతో ఉగ్రదాడి జరిగిందని వారు అన్నారు. దేశం యావత్తూ ఐకమత్యంతో వుందని, ఉగ్రవాదులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తీసుకునే చర్యలకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఉగ్రవాదం నశించాలి, హిందుస్తాన్ జిందాబాద్, సారే జహాంస అచ్చా హిందూ సితా హమారా అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చింతమల్ల రమేష్, అనురాధ కిషన్ రావు, పోలగాని బాలు గౌడ్, అబ్దుల్ రహీం, కరిముల్లా బేగ్, నాగుల వాసు, పందిరి మల్లేష్, గడ్డం వెంకన్న, రావుల రాంబాబు, ఆయుబ్ ఖాన్, అన్నమయ్య రాము, కుందమల్ల శేఖర్, బొజ్జ సంజయ్, పిడమర్తి శంకర్, అబుబకర్ సిద్దిక్, గౌస్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టాన్ని పారదర్శకంగా అమలు జరపాలి

**సిపిఎం పార్టీ జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు**

**ములకలపల్లి రాములు**



మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: ఏప్రిల్ 25

మునగాల:రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆర్ ఓ ఆర్ 2025 భూభాతి చట్టాన్ని గ్రామాల్లో పారదర్శకంగా అమలు జరపాలని సిపిఎం జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు మాజీ ఎంపీపీ ములకలపల్లి రాములు డిమాండ్ చేశారు,శుక్రవారం మునగాల మండలకేంద్రంలో జిల్లాపరిషత్ హైస్కూల్ లో జరిగిన భారతి అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు,ఈసందర్భంగా ములకలపల్లి రాములు మాట్లాడుతూ, గత ప్రభుత్వంతీసుకొచ్చిన ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని ఆధర్ని చట్టం రైతులకుశాపంగామారిందని ఆవేదన వ్యక్తం చేశారు, రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన భూభారత చట్టం అమలకు, అధికారులందరి చిత్తశుద్ధితోపనిచేయాలని రైతులందరినీ ఆదుకోవాలని డిమాండ్ చేశారు,అసైన్మెంట్ చట్టం తెచ్చి పేదలందరికీ ప్రభుత్వ భూములు పంపిణీ చేసి పట్టాను కల్పించాలనిఆయన డిమాండ్ చేశారు,ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లానాయకులు మెదరమెట్ల వెంకటేశ్వరరావు,సిపిఎం మండలకార్యదర్శి బుర్రి శ్రీరాములు, సిపిఎం జిల్లాకమిటీ సభ్యులు ఎస్.కె సైదా, బచ్చలకూరి స్వరాజ్యం, కొక్కిరేణి సొసైటీ చైర్మన్ చందా చంద్రయ్య, మండల కమిటీ సభ్యులు స్టాలిన్ రెడ్డి,కె.వి.పి.ఎస్. జిల్లాఉపాధ్యక్షులు నందిగామ సైదులు,కొక్కిరేణిగ్రామమాజీ సర్పంచ్ రావులపెంట వెంకన్న, గడ్డం వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీతో బాధపడుతున్న చేనేత కార్మికునికి ఆర్థిక సాయం అందజేత



గట్టుప్పల్, నీ దగ్గరే వార్తా ప్రతినిధి ఏప్రిల్ 25:

చేనేత వృత్తిని నమ్ముకుని కుటుంబాన్ని పోషిస్తూ జీవనం సాగిస్తున్న గట్టుప్పల మండల కేంద్రానికి చెందిన చేనేత కార్మికుడు బోల్ల రామచంద్రం అనారోగ్య రీత్యా గత ఎనిమిది నెలల క్రితం రెండు కిడ్నీలు చెడిపోయడంతో డయాలసస్ వెళ్లేందుకు డబ్బులు లేక మంచానికే పరిమితమై కుటుంబ పోషణ ఇబ్బందిగా ఉండడంతో ఈ విషయం తెలుసుకున్న సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక గ్రామానికి చెందిన చేనేత యజమాని గజం నరేందర్ నేత కార్మికులు బాధని అర్థం చేసుకొని శుక్రవారం బాధితుని ఆరోగ్య స్థితిగతులను తెలుసుకొని 20వేల రూపాయల నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. వీరితోపాటు అదే గ్రామానికి చెందిన తోటి కార్మికులు 13 వేల 500/బాధితునికి అందజేశారు.

# పహెల్గామ్ ఉగ్రదాడి పిరికిపంద చర్య తీవ్రంగా ఖండిస్తున్నా

### కుట్ర దాడులతో భారతీయుల ఆత్మస్థైర్యాన్ని తగ్గించలేరు: ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



గట్టుపల్, నీలగిరి వార్త ప్రతినిధి, ఏప్రిల్ 25:

:జమ్మూ కాశ్మీర్ పహల్గామ్‌లో టూరిస్టులపై జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా నని మునుగోడు ఎమ్మెల్యే కోమ టిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి అన్నారు. సామాన్యులపై ఉగ్రదాడి పిరికిపంద చర్య. ఉగ్రవాదులను, వారి హిం సాత్మక చర్యలను యావత్ భారత దేశం ముక్త కంఠంతో ఖండిస్తుంది. కుట్ర దాడులతో భా రతీయుల ఆత్మస్థైర్యాన్ని తగ్గించలేరు. భారత ప్రభుత్వం ఉగ్ర వాదాన్ని ఉక్కు పదంతో అణిచి వేసే చర్యలకు పూనుకోవాలి.ఈ దుర్ఘటనలో కుటుంబ సభ్యులను కోల్పోయిన వారికి భగవంతుడు మనోధైర్యాన్ని, శక్తిని కల్పించాలనీ,గాయపడ్డ వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని తెలిపారు.

# మృదుల కిడ్స్ స్కూల్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

జనగామ నీలగిరి వార్త.

జనగామ పట్టణంలోని మృదులా కిడ్స్ స్కూల్ లో శుక్రవారం ఘనంగా గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని తమ విద్యా సంవత్సరం విజయవంతంగా పూర్తి చేసుకున్నామని ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ తడకపల్లి సునీత మాట్లాడుతూ, పాఠశాల స్థాయి నుండే విద్యార్థులకు ఉన్నత విద్యలో జరిగే సన్మానాలు, సత్కారాల గురించి తెలియపరిచేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలియపరిచారు. తద్వారా విద్యార్థులకు ఉన్నత విద్య పట్ల ఉత్సాహం కలిగి ఆసక్తి కనబరిచి జీవితంలో ఉన్నత స్థాయిలో ఉంటారని ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు కూడా తమ పిల్లల యొక్క విద్య పట్ల ఆసక్తి పెరిగి తమ పిల్లలపై శ్రద్ధ చూపుతారని తెలియజేశారు. ఈ యొక్క గ్రాడ్యుయేషన్ డే ను నిర్వహించడం ద్వారా ఇటు విద్యార్థులు, అటు విద్యార్థుల తల్లిదండ్రులకు విద్య పట్ల ఆసక్తి కనబరుస్తారన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ద్వారా విద్యార్థులకు ఉన్నత విద్యలో, మంచి విద్యా ప్రమాణాలతో పురోగతి చెందడానికి అవకాశాలు ఉన్నాయన్నారు. అనంతరం విద్యార్థులకు విద్యా పత్రాలను అందించారు. విద్యా



ర్థులు ప్రత్యేక దుస్తుల్లో ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం

### పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

వాజేడు మండలం తహసిల్దార్ కార్యాలయంలో 33 కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.

మండలంలోని 33 కుటుంబాలకు 33,03,828 రూపాయల కళ్యాణ లక్ష్మి చెక్కులను మండల అధికారులు మరియు మండల నాయకులు సమన్వయంతో లబ్ధిదారులకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఛలో వరంగల్.. భారత రాష్ట్ర సమితి రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలి

### మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు



నీలగిరి వార్త /ఏప్రిల్ 25/ నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్

మిర్యాలగూడ పట్టణము రెడ్డికాలనీ %దీ=సా% పార్టీ కార్యాలయం నందు భారత రాష్ట్ర సమితి రజతోత్సవ బహిరంగ సభ విజయవంతంపై మిర్యాలగూడ పట్టణ ముఖ్య నాయకుల విస్తృత స్థాయి సమావేశము నిర్వహించారు.. ఇట్టి సమావేశానికి మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు హాజరై ప్రసంగించారు.. %దీ=సా% పార్టీ 25 వ వసంతములోకి అడుగుపెడుతున్న సందర్భ0 గా అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ భారీ బహిరంగ సభను ఎల్కతుర్తి క్రాస్ రోడ్డు వద్ద నిర్వహించడానికి సన్నద్ధమైన విషయం అవగతమే, అందులో భాగంగా మిర్యాలగూడ నుంచి పెద్దఎత్తున సభకు తరలి వెళ్ళి విజయవంతం చేయాలని క్యాడర్ కు పిలిపునిచ్చారు.కార్యక్రమములో యడవెల్లి శ్రీనివాస రెడ్డి,అన్నబీమోజు నాగార్జున చారి, నల్లమోతు సిద్ధార్థ,ఎండి.మాక్దూమ్ పాషా, మాజీద్,షెహనాజ్ బేగం, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్,ఎండి. ఇలియాస్ ఖాన్,తలకొల శ్రీధర్ రెడ్డి, సాధినేని శ్రీనివాస్ రావు, కుందూరు శ్యామ్ సుందర రెడ్డి, దినేష్, %దీ=సా% పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# వాహన దారుల సౌలభ్యం కోసం నీడతెరల ఏర్పాటు

### నగర మేయర్ గుండు సుధారాణి అదాలత్ ప్రాంతంలో నీడ తెరలను పరిశీలించిన మేయర్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వాహనదారుల సౌలభ్యం కోసం నీడతెరల ఏర్పాటు చేస్తున్నట్లు నగర మేయర్ గుండు సుధారాణి తెలిపారు. హన్మకొండ పరిధి అదాలత్ సిగ్నల్ జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన నీడ తెరలను మేయర్ శుక్రవారం క్షేత్ర స్థాయి లో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా ప్రతి రోజు ఉష్ణోగ్రతలు గరిష్ట స్థాయి కి చేరుతున్న క్రమంలో నగర పరిధిలోని హన్మకొండ వరంగల్ ప్రాంతాల్లోని ముఖ్య కూడళ్లలో వాహన దారులకు ఎండ నుండి ఉపశమనం కోసం సిగ్నల్ పాయింట్స్ వద్ద రెడ్ సిగ్నల్ పడినపుడు నిరీక్షించాల్సిన అవసరం ఉంటుందని ఎండ తీవ్రతల నేపథ్యంలో రక్షణ కోసం జీ డబ్ల్యూ ఎం సి తరపున నీడ తెర లను ఏర్పాటు చేస్తున్నామని హన్మకొండ ప్రాంతం లోని ప్రధాన కూడళ్లు ఐన అదాలత్ జంక్షన్ పోలీస్ హెడ్ క్వార్టర్ జంక్షన్ అశోక జంక్షన్ ములుగు రోడ్ జంక్షన్ కాకతీయ యూనివర్సిటీ జంక్షన్ తో పాటు వరంగల్ ప్రాంతం లో పోచమ్మ మైదాన్ కాశీబుగ్గ, పోస్టాఫీస్ జంక్షన్



మరియు అవసరం మేరకు ఇతర ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నామని ఈ సందర్భం గా మేయర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో ఈ ఈ రవి కుమార్ డి ఈ లు రాజ్ కుమార్ కార్తీక్ రెడ్డి ఏ ఈ హరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సీఐ మండేపల్లి నాగరాజు



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

భద్రాచలం నూతన సీఐ గా మండేపల్లి నాగరాజు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.

# మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు టోపీలను అందజేసిన 27వ డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

వరంగల్ మహానగర పాలక సంస్థ ఆధ్వర్యంలో 27వ డివిజన్లోని మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు కార్పొరేటర్ చింతాకుల అనిల్ కార్మికులకు వేసవి కాలంలో రక్షణకు టోపీలు అందజేశారు. కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ గోల్కొండ శ్రీనివాస్, జవాన్లు కుమారస్వామి, శ్రీకాంత్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే భూ నిర్వాసితులతో కలెక్టర్ సమావేశం



వరంగల్ బీరు నీలగిరి వార్త.

జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలు లో శుక్రవారం గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే లో భూములు కోల్పోయిన గీసుకొండ మండలం బొడ్డుచింతలపల్లి గ్రామ రైతులతో జిల్లా కలెక్టరేట్ మరియు మెజిస్ట్రేట్ డాక్టర్ సత్య శారద ఆధ్వర్యంలో ఆర్బిట్రేషన్ నిర్వహించడమైనది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే 163జి నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతుల ఆర్బిట్రేషన్ పూర్తయిందని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ ఆర్బిట్రేషన్‌లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, గీసుకొండ తాసిల్దార్ రియాజుద్దీన్ , కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# రెవిన్యూ మొబైల్ కోర్టును తక్షణమే డివిజన్ స్థాయిలో ఏర్పాటు చేయాలి

### తెలంగాణ రైతు సంఘం రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్

వరంగల్ సిటీ నీలగిరి వార్త.

ధరణి చట్టం స్థానంలో భూభారతి చట్టాన్ని ప్రభుత్వం తీసుకు రావడం ధరణిలో ఉన్నటువంటి వివాదాస్పదమైన అంశాలను తొలగించి కొంత సరళ తరంగా చట్టాన్ని రూపొందించారు అయితే ఇది భూమికి గ్రామీణ ప్రాంతంలో పట్టణ ప్రాంతాలలో ఉన్న భూమికి శాశ్వత పరిష్కారం ఇవ్వకపోవచ్చు ఆ విధంగా చట్టం కొంత అసమర్థంగా ఉన్నట్టుగా రౌండ్ టేబుల్ సమావేశం అభిప్రాయపడ్డది .

ఈరోజు తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతు భవనం అబ్బని కుంటలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సోమిడి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగినది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సోమ రామ్మూర్తి తెలంగాణ ఉద్యమకారుల కన్వీనర్, రైతు కూలీ సంఘ రాష్ట్ర నాయకులు మాచర్ల బాలరాజు, %సూ×ఖఫీ% జిల్లా అధ్యక్షులు ఎండి ఇస్మాయిల్ %=ప్రా% జిల్లా నాయకులు వల్లందాస్ కుమార్ గార్లు ఈ సందర్భంగా మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థలో విపరీతంగా అవినీతి పేరుకుపోయిందని గ్రామస్థాయి నుంచి మొదలుకొని పై స్థాయి వరకు రెవిన్యూ అధికారులంతా కూడా పలుకొని కొందరు అవినీతికి పాల్పడుతున్నారు ఈ అవినీతిని గత ప్రభుత్వము నియంత్రించ లేక పోయింది ప్రస్తుతము అదే వ్యవస్థలో ఇదే అధికారులు తిష్ట వేసుకొని ఉన్నారు కారణంగా చట్టం మంచిదే అయినా కూడా అది అమలుకు నోస్కోకపోతే ప్రజలు దీని ప్రయోజనాలు పొందలేరు అని సమావేశం అభిప్రాయపడినది .గ్రామాన్ని గ్రామ రెవెన్యూ భూములను పట్టణాలను పట్టణ పరిశ్రమ భూములను అన్నిటిని కూడా ప్రభుత్వము ఆధునిక సర్వే నిర్ధారణ చేసి నిక్షితమైన పటాలను రూపొందించవలసిన అవసరం ఉన్నది ప్రభుత్వం దాన్ని నిర్లక్ష్యం చేస్తూ వస్తున్నది మ్యాపు సరిగా లేకపోతే పట్టేదారు రిజిస్ట్రేషన్ చేసినా కూడా దాని సరిహద్దుల విషయంలో సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది కనుక గతంలో పట్టిన గతే ఇప్పుడు కూడా ఈ పాస్ పుస్తకాలకు అదే స్థితి వచ్చే అవకాశం ఉంది సత్వర పరిష్కారం కోసం కలెక్టర్ ఆర్డీవో తాసిల్దారులకు సమన్వయ



అధికారాలు కల్పించి రైతులకు న్యాయం చేకూర్చేరకంగా వీరికి అధికారాలు హర్షిం చదగిన విగా సమావేశం అభిప్రాయబడింది. ప్రభుత్వ చర్యను ప్రజల అనుకూల చర్యగా సమావేశం అభివర్ణించింది. రెవెన్యూ చట్టాన్ని సంబంధించిన అవగాహనను సమాజానికి కల్పించడం కోసం మొదటగా రైతులతో తాలుక స్థాయిలో ప్రభుత్వం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి .ప్రభుత్వ చర్యను ప్రజలు అనుకూల చర్యగా సమావేశం అభిప్రాయపడింది .రెవిన్యూ చట్టాన్ని సంబంధించిన అవగాహనను సమాజానికి కల్పించడం కాను మొదటగా రైతులతో తాలూకా స్థాయిలో ప్రభుత్వము అవగాహన తర్వాత గ్రామస్థాయి సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసిలకు కార్పొరేషన్ నెంబర్లకు మహిళ సంఘాలకు రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమాలు ప్రభుత్వమే చేపట్టాలని సమావేశం డిమాండ్ చేసింది ,డిమాండ్లు సంచార న్యాయస్థానాన్ని ఏర్పాటు చేసి భూమి వివాద పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి ,

2) గ్రామాల మధ్య సర్వే నంబర్ల మధ్య సరిహద్దులు నిర్వహించుటకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

3) వక్ఫ్ భూములు, దేవాదాయ భూములు అసైన్డ్ ల్యాండ్ ప్రభుత్వ భూములు గుర్తించి రిజిస్ట్రేషన్ కాకుండా అట్టి సర్వే నెంబర్లను బ్లాక్ చేయించాలి కొనుగోలు అమ్మకాలను నిలిపివేయాలి

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు పుచ్చకాయల బుచ్చిరెడ్డి,%సూ×ఖట% జిల్లా నాయకులు ఐతం నాగేష్, తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు సోమిడి సాంబయ్య,మోకిరే పేరయ్య, బుల్లు ఎల్లయ్య, ఎండి ఉస్మాన్, కొమ్మినేని రాజేందర్, సమ్మరావు.

# వాహనాలు నడిపే మైనర్ బాలల తల్లిదండ్రులకు హెచ్చరిక

### ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

శుక్రవారం నాడు వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో 07 మంది మైనర్ డ్రైవ్ చేసే వ్యక్తులను గుర్తించి వారిపై జువెనైల్ కోర్టులో చార్జిషీట్స్ ఫైల్ చేయగా అట్టి 07 మంది మైనర్ బాలురను జువెనైల్ మేజిస్ట్రేట్ గారు 01 రోజు బాలల అబ్జర్వేషన్ హోమ్ కి పంపనైనది.ఇకపై వాహనాలు నడిపే మైనరర్లను పట్టుకొని ఛార్జ షీట్ ఫైల్ చేసి కోర్టు ముందు హాజరు పరచడం వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ చేయడం జరుగుతుంది అని తెలియపరూస్తున్నాం.లైసెన్సు లేకుండా వాహనాలు నడిపిన (2) ఇద్దరు వాహనదారులకు వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీ అబ్బోజు వెంకటేశం గారు 1000/-రూపాయల జరిమాన విధించారు,డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 32 మందిని హాజరు పరుచగా %=%1 శివరాత్రి సారయ్య %ం/శీ% ఉప్పలయ్య, %ఖస్త్రవ%.60,వృత్తి. మెస్త్రీ %తీ/శీ% శివనగర్, వరంగల్ కు (2) రోజుల జైలు శిక్ష,

%=%2.దారవత్ సురేష్ %ం/శీ% లచ్చిరామ్, %ఖస్త్రవ%. 29,వృత్తి. లారీ డ్రైవర్, %తీ/శీ% మాదాపూర్, భువనగిరి కి (7) రోజుల జైలు శిక్ష పడగా, హుజురాబాద్ సబ్ జైలు కు పంపి మిగతా (30) మందికి 32,900/- రూపాయల జరిమానా వారికి విధించినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.రామకృష్ణ తెలిపారు.

# కాజీపేట శ్వేతార్క గణపతి దేవాలయంలో 27వ వసంతోత్సవాలు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తెలంగాణ గణపతిగా బాసిల్లుతున్న స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో ఈ సంవత్సరం జరిగే శ్వేతార్క గణపతి స్వామి వారి 27వ వసంతోత్సవాలు అనగా పుట్టినరోజు వేడుకల భాగంగా నేడు పాత్రికేయుల సమావేశాన్ని బ్రహ్మశ్రీ అయినవోలు వెంకటేశ్వర శర్మ దేవాలయ చైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. బ్రహ్మశ్రీ అయినవోలు రాధాకృష్ణశర్మ సాయి కృష్ణ శర్మ స్థానిక కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ తుమ్మ శ్రీనివాస్ దేవులపల్లి సదానందం మైలవరపు శివరాం లక్క రవి దుర్గం సుదీర్ సరిత శ్రీ కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది ఇందులో భాగంగా దేవాలయ వైదిక నిర్వహకులు రాధాకృష్ణశర్మ మాట్లాడుతూ ప్రతిరోజు కూడా వివిధ వైవిధ్యకరమైనటువంటి హవన కార్యక్రమాలు విశేష ఫిదా కల్యాణ మహోత్సవాలు నిర్వహిస్తారని తెలిపారు అయినవోలు సాయి కృష్ణ శర్మ మాట్లాడుతూ ప్రతిరోజు కూడా ఉదయం విశేష అభిషేకాలు రాత్రి వేళలో రాజ దర్బార్ సేవలు అత్యంత వైభవంగా నిర్వహిస్తారని ఆయన తెలిపారు విశేషంగా గజానన సేవ గజారోహణం కూడా పురవీధుల్లో ఉంటుందని తెలిపారు ప్రతిరోజు జరిగే పూజా కైంకర్యాలు ప్రత్యక్ష ప్రసారంలో కలదు అని దేవాలయ మీడియా ఇన్ఛార్జ్ మైలవరం శివరాం తెలిపారు మరియు వసంతోత్సవంలో ఒకరోజు ఉచిత వైద్య శిబిరం కూడా ఉంటుందని సరిత శ్రీ తెలిపారు ప్రస్తుతానికి కార్పొరేటర్ మాట్లాడుతూ ఉత్సవాలలో పూర్తిస్థాయిగా సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు వివరాలకు దేవాలయ ఫోన్ నెంబర్ 9347080055 సంప్రదించగలరని తెలిపారు.

# రేపు జరిగే బి ఆర్ ఎస్ రజతోత్సవ మహా సభ వేళ ట్రాఫిక్ మళ్ళింపు

### ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ప్రయాణికులకు వాహనదారులకు పోలీస్ వారి విజ్ఞప్తి. ఇందు మూలముగా ప్రయాణికులకు వాహనదారులకు తెలియజేయునది ఏమనగా తేది 27-04-2025 రోజున ఎల్కతుర్తి గ్రామం మరియు మండలములో భారత రాష్ట్ర సమితి పార్టీ యొక్క రజతోత్సవ మహా సభ ఉన్నది. మధ్యాహ్నం 12.00 గంటల నుండి మొదలయి రాత్రి 12.00 గంటల వరకు జరుగుతుంది. ఇట్టి సమయములో ట్రాఫిక్ ఆంక్షలు విధించనైనది. ఇట్టి సమయములో ప్రయాణికులకు మరియు వాహనదారులకు ఇబ్బంది కలగకుండా దారి మళ్లించనైనది. ప్రయాణికులు మరియు వాహనదారులు ఈ క్రింద సూచించిన దారులలో ప్రయాణించి సహకరించగలరు. కావున మళ్ళించినా దారిలో ప్రయాణికులు మరియు వాహనదారులు వెళ్లి పోలీస్ వారికి సహకరించగలరని పోలీస్ వారి విజ్ఞప్తి.

దారి మళ్ళింపులు

కరీంనగర్ నుండి హన్మకొండ, వరంగల్

వయా:

పర్కాల్ క్రాస్ రోడ్ ( హుజురాబాద్), ఉప్పల్, కమలాపూర్, అంబాల,


ముచ్చర్ల క్రాస్ రోడ్ నూతనంగా వేసిన రోడ్ నుండి

వరంగల్, హన్మకొండ నుండి కరీంనగర్.

వయా:

హన్మకొండ, ముచ్చర్ల క్రాస్ రోడ్ నూతనంగా వేసిన రోడ్ నుండి %ా==%, అంబాల, కమలాపూర్, ఉప్పల్, పర్కాల్ క్రాస్ రోడ్ ( హుజురాబాద్), కరీంనగర్.

%×××%). సిద్దిపేట నుండి హన్మకొండ



వయా సిద్దిపేట, జనగాం, హన్మకొండ.

%×××%). హన్మకొండ నుండి సిద్దిపేట

వయా హన్మకొండ, జనగాం, సిద్దిపేట.

%×ఎ%). హుస్నాబాద్ నుండి హన్మకొండ

వయా హుస్నాబాద్, తరిగొప్పుల, హన్మకొండ

%×ఎ%). హన్మకొండ నుండి హుస్నాబాద్

వయా. హన్మకొండ, జనగాం, సిద్దిపేట.

%ఎ%). హుస్నాబాద్ నుండి హన్మకొండ

వయా: ముల్కనూర్, కొత్తకొండ,వేలేరు, మల్లికుదుర్ల, క్యాతంపల్లి,పెద్దపెండ్యాల, హన్మకొండ.

%ఎ×%). హన్మకొండ నుండి హుస్నాబాద్

వయా: హన్మకొండ, పెద్దపెండ్యాల, క్యాతంపల్లి, మల్లికుదుర్ల, వేలేరు, కొత్తకొండ,ముల్కనూర్. మీదుగా వాహనాలను మళ్లించడం జరుగుతుందని ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ వెల్లడించారు.